నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం | డిసెంబర్ 14, 2023 | www.navatelangana.com

మంత్రి కొండా సురేఖను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

నవతెలంగాణ-మట్టెవాడ



రాష్ట్రఅటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా పూల బోకెలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా వ్యవహరించాలన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రభుత్వానికి అండగా ఉంటారని అదేవిధంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గాజె వేణుగోపాల్, పాలకుర్తి సహదానందం, సహాధ్యక్షులు హేమా నాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, జిల్లా బాధ్యులు శంకేశి రాజేష్, నాగేశ్వరరావు, ఇంద్రసేనారెడ్డి, కిషన్, శ్యామ్, చిరంజీవి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడకు వెళ్ళినా తమ విధులను సక్రమంగా నిర్వర్తించి అందరి మన్ననలు పొందాలని మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. మండలంలోని చింత నెక్కొండ ఉన్నత పాఠశాలలో ఐదు సంవత్సరాలు పనిచేసి బదిలీపై వెళ్లిన చిట్యాల రమేష్ బాబు ను బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బందం రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అంజయ్య, చింత నెక్కొండ సర్పంచ్ గటిక సుష్మ, హైమావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

గవిచర్ల మోడల్ స్కూల్‌లో మాక్ అసెంబ్లీ

నవతెలంగాణ-సంగెం



మహిళా సాధికారత కేంద్రం నుండి బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గవిచర్ల మోడల్ స్కూల్ లో బుధవారం మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ప్రజాప్రతినిధులుగామారి నమూనా సభా కార్యక్రమాలు జరిగే విధానాన్ని కళ్లకు కట్టినట్లుగా నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను ఉటంకిస్తూ ప్రశ్నల రూపంలో సంధిస్తూ సభా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రశ్నల అడిగిన తీరు, సమాధానాలు చెప్పిన విధానం చూస్తున్న వీక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు సమకాలీన రాజకీయ అంశాలపట్ల, ప్రభుత్వ విధానాల పట్ల అవగాహన ఏర్పడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్,మహిళా సాధికారత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్నిఉపాధ్యాయుల బృందం పరిమల, వనిత, వెంకటరమణి, రమేష్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముజిబూర్ రెహమాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన నేతలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖను బుధవారం తూర్పు కాంగ్రెస్ నాయకులు సోమలక్ష్మి సోమనరేష్, షేక్ అఫ్రోజ్‌లు జూబ్లీహిల్స్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ, ఏనుగల్లు గ్రామాల్లో నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సిఎస్‌సి, హెల్త్ కేర్ అండ్ వెల్‌నెస్ సర్వీస్ వారి నేతత్వంలో ఆయా గ్రామపంచాయతీల్లో, ప్రభుత్వ పాఠశాలల వద్ద ఉచిత రక్తం, మూత్రం, కంటిం, వినికిడి, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్‌లు గటిక సుష్మ, ధంశెట్టి సంధ్యారాణిలో బుధవారం తెలిపారు. లేబర్‌కార్డు వున్న ప్రతి ఒక్కరూ, లేబర్ కార్డు ఆధార్ కార్డు తీసుకుని వచ్చి ఉచిత పరీక్షలు చేయించుకోగలరని కోరారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

కుటుంబ నియంత్రణ పాటించాలి

నవతెలంగాణ-మట్టెవాడ

వెసెక్టమీ అవగాహన, శస్త్ర చికిత్స ల పక్షోత్సవాలను ఈనెల 11 నుండి 24 వరకు నిర్వహిస్తున్నామని డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కరూ లేదా ఇద్దరు పిల్లల తరువాత శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించేలా, పురుషులను ఎక్కువగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కు ప్రోత్సహించేలా ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు అలాగే కుటుంబ నియంత్రణ క్యాంపులు నిర్వహించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. ఈ నెల 16న పోచమ్మ కుంట యూపీహెచ్‌సీ, 18న పిహెచ్‌సి వంగరలో, 19న పిపిపి యూనిట్ పరకాలలో, 20న పిహెచ్‌సి ఆత్మకూర్, 21న పిహెచ్‌సి అయినవోలు, 22న పిహెచ్‌సి ధర్మసాగర్, 23న పీహెచ్‌సీ కమలాపూర్‌లో పురుషుల కోసం ఎన్ఎస్‌వి క్యాంపులను ఏర్పాటు చేసినట్లు డిఎంహెచ్ఓ తెలియ చేశారు. ఆపరేషన్ చేసుకున్న వారికి రూ.1100లకు పారితోషికం ఇవ్వబడుతున్నదని ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ, బ్యాంక్ ఖాతా వివరాలు ఉన్న పాస్‌పుస్తకం జిరాక్స్ తీసుకురావాలన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట, ధర్మ రావు పేట, మనుబోతుల గడ్డ, అశోక్‌నగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒడిసిఎంఎస్ రామస్వామి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని వరి ధాన్యం నిబంధనలకు అనుగుణంగా విక్రయించాలని అన్నారు. ఎ-గ్రేడ్ 2203 సి గ్రేడ్ ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర 2183 రైతులకు చెల్లిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవినేని వేణు కష్ణ వైస్ చైర్మన్, వై ఆంజనేయులు సీఈఓ పిఎసిఎస్ ఖానాపూర్, రామ సహాయం ఉమాఉపేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ, బల్గూరి విజయకర్ రావు, సర్పంచులు కాస ప్రవీణ్ , వెన్ను శతి పూర్ణచందర్, వల్లపు సోమయ్య, గొర్రె కవిత రవి, డైరెక్టర్లు భూషబోయిన రాజు, మేకల కుమార్ స్వామి, బుద్దే తిరుపతి, జాడి అచ్యుతం మండల పరిధిలోని రైతులు, సంఘ సభ్యులు సిబ్బంది, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సభ

నవతెలంగాణ-రాయపర్తి

మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. 15 మంది ఎంపీటీసీలకు గాను ఆరుగురు ఎంపీటీసీలు హాజరు కాగా 39 మంది సర్పంచులకు గాను 21మంది సర్పంచులు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు వురు ప్రజాప్రతినిధులు పలు అంశాలపై అధికారులతో కలిసి చర్చిం చారు. కొన్నిగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గైర్హాజయ్యారు. మరి కొంత మంది ప్రజాప్రతినిధులు, అధికారులు సమయపాలన పాటించక పోవడం శోచనీయం. అధికారులు సభ మొదలైనప్పటి నుండి చివరి వరకు వారి స్మార్ట్ ఫోనులతోనే బిజీ అయ్యారు. పలు సమస్యలపై ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ఆసక్తి చూపకపోవడంతో ఎట్టకేలకు తక్కువ సమయంలోనే సర్వసభ్య సమావేశాన్ని. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమారస్వామి, ఎంపీడీఓ కిషన్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ రాంమ్మోహన్, ఏఓ వీరభద్రం, ఎంఈఓ నోముల రంగయ్య, రాయపర్తి పిఎస్సిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి తదితర శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలి

నవతెలంగాణ-మట్టెవాడ

శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చి తెలంగాణ మాల మహానాడుకాంగ్రెస్ ను గెలిపించామని ఈ ప్రభుత్వంలో మాలలకు సముచిత న్యాయం కల్పించాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి పైన ఉన్నదని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి ప్రభుత్వాన్ని కోరారు. వరంగల్ జిల్లా కమిటీని రద్దు చేసిన అనంతరం బుధవారం శంభునిపేటలోని ఉసిల్ల కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లా డుతూ ఉత్సాహవంతులను ఎన్నుకోవడం కోసం పాత కమిటీని రద్దు చేయడం జరిగిందని నూతనంగా వరంగల్ జిల్లా కమిటీని త్వరలో ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కారు శ్రీపాల్, మహిళా జిల్లా కార్యదర్శి జెట్టి విజయ, కార్యదర్శి రమ్య, ఉపాధ్యక్షురాలు మౌనిక, నూనె విజయ, ఉసిల్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలతో మెరుగైన వైద్యం : ఎమ్మెల్యే దొంతి





నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ మరింత విస్తరించి మెరుగైన వైద్యం అందించనుందని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ రూ.10లక్షలకు పెంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పీ.గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఇందులో రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10లక్షలకు ప్రభుత్వం పెంపు చేసి మెరుగైన వైద్యం అందించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం విజయవంతంగా అమలు అయిందని గుర్తు చేశారు. నాటి సేవలను తిరిగి మరింతగా విస్తరించి రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని తెలిపారు. ఆసుపత్రిని మరింత మెరుగుగా తీర్చిదిద్దుతామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ఒక ప్రత్యేక సహజ ఆరోగ్యబీమా పథకమన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ చేయడానికి ఆరోగ్య శ్రీ పథకం వర్తిస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ కింద మొత్తంగా 126 రకాల వ్యాధులకు చికిత్స అందిస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య శ్రీ సేవల పర్యవేక్షణను వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు ఆర్‌డీవో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, ఆర్డీవో కృష్ణవేణి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పీ.ప్రకాష్, ఆర్ఎంవో డాక్టర్ మనోజ్‌లాల్, డాక్టర్ విరీన్, కౌన్సిలర్‌లు రుద్ర మల్లీశ్వరీ, వేముల సాంబయ్య, విజయ్‌కుమార్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తొలత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వైద్య బృందం, సబ్బంది తదితరులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

నెక్కొండలో ఎమ్మెల్యే మాధవరెడ్డికి సన్మానం

నెక్కొండ : అసెంబ్లీ ఎన్నికల్లో శాసనసభ్యులుగా ఎన్నికైన తొలిసారి నెక్కొండకు వచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి నెక్కొండ మండల పార్టీ తరుపున కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డిలు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ జిల్లాఅధ్యక్షులు బండి శివకుమార్, సీనియర్ నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనగెలుపు కోసం అహర్నిషలు శ్రమించిన కార్యకర్తలను, నేతలను ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చెన్నకేశవులు, సాయిక్రిష్ణ, నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు దిలీప్, ప్రశాంత్, శిరీషరాము, భానుప్రకాష్, బొమ్మెరబోయిన రమేష్, మల్లయ్య, వీరస్వామి, శ్రీనివాస్, సుధాకర్, మహిపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నిర్దేశిత గడువులోగా మార్కెట్ పనులు పూర్తి చేయాలి

- జీడబ్ల్యుఎంజీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

నిర్దేశిత గడువులోగా వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. వరంగల్ లక్ష్మిపురం మార్కెట్‌లో అధునాతనంగా నిర్మితమవుతున్న సమీకత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రూ.24 కోట్ల వ్యయంతో నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పను లను చేపట్టి కొనసాగించడం జరుగుతున్నదని, గడువులోగా అట్టి నిర్మాణ పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. అనంతరం వరంగల్ శంభునిపేట నాగమయ్య ఆలయ సమీపంలో నిర్మితమైన అంతర్గత సిసి రోడ్డును, తెలంగాణకాలనీ శంభునిపేట, కరీమాబాద్‌లలో కొత్తగా నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్ పనుల సంబంధిత బిల్లుల చెల్లింపు కోసం ఆ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కరీమబాద్ కీర్తిబార్ వద్ద నిర్మించిన కల్వర్టు అప్రోచ్ రోడ్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ రవికిరణ్, ఏఈలు హబీబ్, ముజామిల్ ఖాన్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వానిధి పథకంలో మరికొందరికి అవకాశం కల్పించండి

నవతెలంగాణ-వరంగల్



స్వానిధి పథకంలో భాగంగా మరికొంతమంది స్ట్రీట్ వెండర్ (వీధి వ్యాపారులు)లకు అవకాశం కల్పించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్‌లో మెప్మా అధికారులతో జరిగిన సమావేశం లో కమీషనర్ పాల్గొని తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఎం స్వానిధి పథకంలో భాగంగా ఇప్పటికే నగర వ్యాప్తంగా 30 వేల మంది వీధి వ్యాపారులను గుర్తించి వారికి రుణాలు అందజేసి,దేశ వ్యాప్తంగా అగ్రగామిగా నిలిచామని గుర్తుచేసిన కమిషనర్, నగర వ్యాప్తం గా మరో 6 వేల మంది కొత్తగా వీధి వ్యాపారులను గుర్తించాలని కేంద్ర ప్రభుత్వం సూచించడం జరిగిం దని ఇందుకోసం గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని, స్ట్రీట్ వెండర్స్ ప్రొఫైలింగ్ లో భాగంగా ఈనెల 14-21 వరకు వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక క్యాంపు లు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఇందులో భాగంగా కొత్తగా నమోదు చేసుకోవడం, ఇప్పటికే నమోదు అయిన వారికి ఇన్సూరెన్స్, లేబర్‌కార్డ్‌వంటి వాటిని అందజేయడం తోపాటు ప్రభుత్వం పథకాలలో వారిని భాగస్వామ్యులను చేయాలని, యుఎల్‌బి లకు సంబంధించి నమోదు ను బల్ది యా ప్రధాన కార్యాలయం ఆవరణ లోగల మెప్మా కార్యాలయం లో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమం లో బ్యాంకర్ ల సేవలు వీధి వ్యాపారులకు అందజేయడానికి వారం పాటు నిర్వహించే ఇట్టి క్యాంప్ లో రోజువారిగా ఆయా బ్యాంక్ అధికారులు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని, మెప్మా నుండి ఉపాధి కల్పన కోసం స్టీల్ బ్యాంక్(బర్తన్ బ్యాంక్- స్టీల్ పాత్రలు అద్దెకివ్వడం ద్వారా ఉపాధి పొందడం) ప్రారంభించు కోవడం జరిగిందని, ప్రతి డివిజన్ కు ఒక బర్తన్ బ్యాంకు చొప్పున 66 డివిజన్ ల వ్యాప్తం గా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మట్టెవాడ



గొర్ల కాపర్లు ఎదుర్కొంటున్న సమస్యలు నూతన ప్రభుత్వం పరిష్కరించాలని జీఎంపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం ఎంజీఎం వద్దనున్న పశుసంవర్ధక కార్యాలయంలో ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ కెవి.నారాయణకి గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొర్రెలు మేకల పెంపకం దారులు అనేక సమస్యలు ఉన్నాయనీ ముఖ్యంగా మేత సమస్య ఇబ్బందులు పడుతున్నారని, గతంలో గొర్రెలు మేకల మేత కోసం ప్రభుత్వ బంజరు భూములు గుట్టలు తుమ్మ చెట్లను కేటాయిస్తూ 559, 1016 జీవోలను కేటాయించి ఏళ్ళు గడుస్తున్న అమలు చేయడంలో పాలక వర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ , ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, బండారి నారాయణ, కార్తీక్, కుమార్, పవన్, భీమన్న ఉడుత సమ్మయ్యలు పాల్గొన్నారు.

రేవూరిని కలిసిన పంచాయితీ కార్యదర్శులు

నవతెలంగాణ-సంగెం



మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బుధవారం నూతనంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీల కతీతంగా ప్రజలకు అవసరమయ్యే అవసరాలను తీరుస్తూ గ్రామంలో అందుబాటులో ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కొమురయ్య, కార్యదర్శులు ఖలీల్ పాషా, కిరణ్, రమేష్, మమత, సందీప్, సునీత, స్వప్న, కవిత, రామకష్ణ, రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయినిని కలసిన జర్నలిస్టులు

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని పశ్చి మ నియోజకవర్గ పరిధిలోని ప్రింట్ మీడియా జర్నలిస్టులు బుధవారం హన్మకొండలోని సర్క్యూట్ గెస్ట్‌హౌజ్‌లో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రింటు మీడియా జర్నలిస్టులు ఎమ్మెల్యేతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గ పరిధిలోని పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికి నివేశన స్థలాలు, డబుల్ బెడ్ రూంల ఇళ్లను అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రింటు మీడియా జర్నలిస్టుల సంఘం కన్వీనర్ కే.కృష్ణకుమార్, నాయకపు సుభాష్, కంకణాల సంతోష్, బొల్లారపు సదయ్య, కట్కూరి రవికుమార్,అలువాల సదాశివుడు, మూడెం రాజేందర్, దుంపల పవన్, బొమ్మగాని ఆదర్శ్ కుమార్, అర్షం రాజ్‌కుమార్, సోమిరెడ్డి అంజన్ రావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీలకు అలంఖానిపేట క్రీడాకారులు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలం అలంఖానిపేటకు చెందిన ఎం.పవన్‌కల్యాణ్, టి.కార్తీక్, యండి.అల్తాఫ్‌లు జాతీయస్థాయి నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. అసోసియేషన్ తరుపున పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్‌ఖాన్ అభినందించి సత్కరించారు. ఉమ్మడి జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కందుల స్రుజన్‌కాంత్, సూర్యారావు, జాయింట్ కార్యదర్శి లిల్లీప్లాన్సై, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అభినందించారు.

గాయపడిన యువకుడి మృతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈనెల 5న గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో తీవ్రంగా గాయపడిన రాకేష్ అనే యువకుడు ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఇంతేజర్‌గంజ్ సీఐ శ్రీనివాస్, మతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కాశిబుగ్గ శాంతినగర్ ప్రాంతానికి చెందిన ఏకెళ్ళి రాకేష్ (23) శుభకార్యాలకు వంటలు చేస్తూ కుటుంబానికి ఆసరుగా ఉంటున్నాడు. ఈనెల 4న రాత్రి ఫంక్షన్ ఉండగా అక్కడ వంటలు వండి తిరిగి ఇంటికి చేరుకునేక్రమంలో అర్ధరాత్రి (5వ తేదీ తెల్లవారుజామున) సుమారు 2గంటల ప్రాంతంలో తన అత్తమ్మతో కలిసి ఇంటికి వస్తుండగా వరంగల్ బస్టాండ్ సమీపంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం ముందు గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు రాకేష్ అత్తమ్మను కామెంట్ చేస్తుండగా రాకేష్ అడ్డుకున్నారు. దీంతో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు రాకేష్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచి అక్కడి నుండి పరారయ్యారు. తీవ్ర రక్తస్రావంలో ఉన్న రాకేష్ ను స్థానికులు గమనించి ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. ఎంజీఎం లో వారం రోజులుగా వెంటిలేషన్ పై చికిత్స పొందుతున్న రాకేష్ పరిస్థితి విషమించడంతో బుధవారం మరణించాడు. మతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

పోలీసుల అదుపులో నిందితులు?

రాకేష్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచి అతని వద్దనున్న నగదు బంగారం దోచుకెళ్లిన ముగ్గురు దుండగులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. గరీబ్ నగర్ ప్రాంతానికి చెందిన ఆ ముగ్గురు దుండగులను పోలీసులు వివిధ కోణాలలో విచారిస్తున్నట్లు తెలిసింది. ఇదే విషయంపై ఇంతేజర్ గంజ్ సీఐ శ్రీనివాస్ ను అడగగా తాము ఎవరిని అదుపులోకి తీసుకోలేదని, నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

వైస్ ఎంపీపీ సారు... సభలకు అసలే రారు

నవతెలంగాణ-రాయపర్తి

ప్రజా సమస్యలను, గ్రామ అభివృద్ధి విషయాలను మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లే ఎంపీటీసీ... వైస్ ఎంపీపీగా ఎన్నికైనప్పటికీ సభలకు హాజరుకాకపోవడం వంటి తీరు చూస్తే వైస్ ఎంపీపీ పదవికి పాడే కట్టే విధంగా ఉందని మండల ప్రజలు అంటున్నారు. 2019 సంవత్సరంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో కొండాపురం, గట్టికల్లు గ్రామాల నుండి ఎంపీటీసీగా విజయం సాధించిన కొద్దికాలంలోనే వైస్ ఎంపీపీగా నియమితులయ్యారు. మొదటి సర్వసభ్య సమావేశంలో ప్రమాణస్వీకారం చేసింది మొదలు ఎప్పుడో ఒకసారి చుక్క తెగిపడినట్లు వస్తుండడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల సభలో ప్రజా సమస్యలపై గళమెత్తే ఎంపీటీసీ 10 ఏళ్లుగా ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. గతంలో సైతం వైస్ ఎంపీపీగా, చివరలో ఎంపీపీగా పని చేసినప్పటికీ నిత్యం ఆర్భాటలే తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ఉత్సవ విగ్రహంలా మిగిలాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇన్ని సమావేశాలకు హాజరుకాకున్నా అధికారులు నిబంధనలు పాటించకుండా చోద్యం చూస్తున్నారనేది స్పష్టంగా కనిపిస్తోంది. చట్టప్రకారం మూడుసభలకు సభ్యులు గైర్హాజరైతే బర్తరఫ్ చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు ఒకవైపే కొమ్ము కాయడం బాధాకరమని మండల ప్రజలు అంటున్నారు. సర్వసభ్య సమావేశలకు హాజరుకావడం లేదనేది బహిర్గతమే కానీ తదుపరి సర్వసభ్య సమావేశం హాజరు రిజిస్టరులో పేరు ఎలా నమోదు అవుతుందనేదే ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు, ఎంపీపీ చొరవ చూపి చర్యలు తీసుకుంటే ఇక ముందు ఎన్నికల అనంతరం వచ్చే ఎన్నికైన ఎంపీటీసీలైన ప్రజా సమస్యలపై స్పందిస్తారని ప్రజలు కోరుతున్నారు.

నూతన ఎస్సైగా విధుల్లో చేరిన అశోక్



నవతెలంగాణ-దామెర

దామెర నూతన ఎస్సైగా కే అశోక్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాజేందర్‌ను పోలీస్ కమిషనర్ విఆర్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

కేయూలో డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్శిటీలో డిటెన్షన్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ డిమాండ్ చేశారు. డిటెన్షన్ విధానం ఎత్తివేయాలని అన్ని కళాశాలల నుండి విద్యార్థులు హాజరై కేయూ వీసీ తాటికొండ రమేష్ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలిసి కోరగా కమిటీతో చర్చించి పై సెమిష్టర్‌కు ప్రమోట్ చేస్తామనే ఒక సానుకూలమైన స్పందన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కిరణ్, చెట్టుపల్లి శివకుమార్, సిద్దు, అనుఫ్, రాజ్‌కుమార్, వెంకటేష్, రఘురాం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ బుధవారం చేశారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వంగ రవి మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేష్ అప్పని పద్మ కొత్తకొండ దేవస్థాన మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్త పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ వార్డు సభ్యులు అలుగు సంపత్ కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్ కొలుగూరి రాజు మాడుగుల గోపి ఊస కోయిల ప్రకాష్ చిదురాల స్వరూప పాల్గొన్నారు

వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో సాగాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. బుఃవారం హనుమకొండలోని జేఎస్ఎస్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రంగాల్లో మాదిరిగా క్రీడారంగంలోనూ దివ్యాంగులు ముందుకెళ్తున్నారని అన్నారు. దివ్యాంగులు క్రీడల్లో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. భవిష్యత్తులో దివ్యాంగుల కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చి జిల్లా సంక్షేమ శాఖ ప్రోత్సహించాలన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వైకల్యాన్ని అధిగమించేలా దివ్యాంగులను ఉత్సాహపరిచే విధంగా ప్రోత్సహించాలన్నారు.

ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ క్రీడలు మనలోని శక్తిని, ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న దివ్యాంగులందరికీ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు క్రీడా పోటీల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొంటుండడం అభినందనీయమన్నారు. ఈ నెల 15వ తేదీన హనుమకొండ అంబేద్కర్ భవన్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న దివ్యాంగులకు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. వేడుకలకు దివ్యాంగులు హాజరుకావాలని కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

కాగా పరుగు, షాట్ పుట్, జావెలిన్ త్రో, చెస్, క్యారమ్స్, తదితర క్రీడా పోటీల్లో దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ ఈ.వి. శ్రీనివాసరావు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సంతోష్ కుమార్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు బిల్లా మహేందర్, సురేష్, ధనుంజయ, తదితరులతో పాటు మల్లికాంబ మనోవికాస కేంద్రం, బన్ను మనోవికాస కేంద్రం, శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాల, స్పందన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిత్రుడికి బాల్య స్నేహితుల చేయూత



నవతెలంగాణ-కమలాపూర్

భార్యను కోల్పోయి మానసికంగా ఇబ్బందులు పడుతున్న స్నేహితుడి కుటుంబానికి 1990-91 బ్యాచ్ స్నేహితులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పిల్లల మురళి (శివ ఆర్ట్) సతీమణి భారతి (జ్యోతి) అనారోగ్యంతో కొన్నిరోజుల క్రితం మృతి చెందారు. బుధవారం మురళి చిన్ననాటి స్నేహితులు జ్యోతి చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మురళీ కుమార్తె జాహ్నవి పేరుమీద పోస్టాఫీసులో రూ.60 వేల ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను మురళి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నద్దునూరి భద్రయ్య, బాలసాని దేవేందర్ గౌడ్, పత్తిపాక సురేష్, పల్లం అశోక్, అంకతి శ్రీలత, కొండం రత్నమాల, మూకిలే రాజమణి, మోకిలే అరుణ బాయ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పీఆర్‌టీయూ నాయకులు

నవతెలంగాణ-నడికూడ

నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన రేవూరి ప్రకాశ్ రెడ్డిని పిఆర్ టియు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మందల తిరుపతిరెడ్డి, పలీత శ్రీహరిలు మర్యాదపూర్వకంగా పరకాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మోడెం రాజేందర్ బాబు, గోల్ల రాజ్ కూమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-శాయంపేట



భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం శాయంపేట మండలంలోని గంగిరేని గూడెం, తహరాపూర్ గ్రామాలకు చెందిన చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిలో మాజీ సర్పంచ్ పోతు కృష్ణమూర్తి, నాయకులు శానం కుమారస్వామి, ఏ.మూల రమేష్, పోతు సాంబయ్య, పత్రి సుధా కర్, చిరంజీవి, లక్ష్మణ్, ఉప సర్పంచ్ కుక్కలబిక్షపతి, నాయకులు కుక్క ల తిరుపతి, రవి, జగపతి, బండారు పైడి, చందనాల సునీల్, బడుగు అశోక్, జిన్నాఅమర్, పోశాలు, మల్లయ్య, అశోక్, రవీందర్, ఈశ్వర య్య, వెంకట్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వారికి 'మనోబంధు' చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మతిస్థిమితం కోల్పోయి కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై రోడ్ల వెంబడి తిరిగే వారిని గుర్తించి మనోబంధు సంస్థకు సమాచారం అందిస్తే వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఏ ప్రాంతంలోనైనా మతిస్థిమితం కోల్పోయి రోడ్ల వెంబడి తిరిగే వారిని గుర్తించి స్మార్ట్ ఫోన్‌లో ఫోటో తీసి లొకేషన్‌తో సెల్ నెంబర్ 9390102404 కు వాట్సప్ ద్వారా మన బంధు సంస్థకు సమాచారం అందిస్తే వాహనంలో వచ్చి వారిని తీసుకెళ్లి వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యం కుదుటపడ్డాక వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు.

ఈకేవైసీకి తుది గడువు లేదు

నవతెలంగాణ-శాయంపేట

గ్యాస్ వినియోగదారులు తమ ఆధార్‌కార్డుతో లింక్ చేసుకోవడానికి ఈ కేవైసీకి తుది గడువు లేదని, దశలవారిగా చేసుకోవచ్చని ఆదిరెడ్డి భారత్‌గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు దుంపల తిరుపతిరెడ్డి బుధవారం తెలిపారు. ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరు తమ ఆధార్‌కార్డుతో లింక్‌చేసుకునే క్రమంలో గ్యాస్ లబ్ధిదారులు గ్యాస్ కనెక్షన్ ఉన్న గ్యాస్ ఏజెన్సీకు వెళ్లి తమ వేలిముద్రలను వేసుకోవాలని సూచించారు. దీనికి తుది గడువు లేదని ఈకేవైసీ నిరంతరం చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. లబ్ధిదారులు తమ వెంట గ్యాస్‌కనెక్షన్ బుక్‌తో పాటు, ఆధార్‌కార్డును తమ వెంట తీసుకురావాలని కోరారు. ఈ కేవైసీకి ప్రభుత్వం అందజేసే సబ్సిడీకి సంబంధం లేదని తెలిపారు.

కళ్యాణ లక్ష్మి పేదలకు వరం : ఎంపీపీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



కల్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి వరం అని ఎల్కతుర్తి ఎంపీపీ మేకల స్వప్న అన్నారు. గతంలో ఆడబిడ్డల పెళ్లిలు చేయడానికి తల్లిదండ్రులు ఎంతో మనోవేదనకు గురయ్యేవారు కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి పథకం తీసుకొచ్చి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందించారన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం దానిని కొనసాగిస్తూ పేదలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. మండలంలోని గ్రామాల్లో ఎన్నికల కోడ్‌తో నిలిచిపోయిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేయడంతో స్థానిక ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగత్ సింగ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కడారి రాజు, సర్పంచ్ నిరంజన్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమిటీల బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, అనుబంధ సంఘాల కమిటీలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ళ రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సానుకూలత స్పష్టతను వివరించి వర్గీకరణపై జనవరి 17 న సుప్రీం కోర్టులో జరిగే విచారణ సానుకూలంగా జరిగే విధంగా కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో పర్వతగిరి మండల ఇంచార్జి జిల్లా ధర్మయ్య, నాయకలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపకాల్లో లొల్లి...

- టీచర్, ఆయా మధ్య కుదరని సయోధ్య
- నాలుగు నెలలుగా పత్తా లేని సూపర్ వైజర్
- అధికారుల వద్దకు చేరిన పంచాయితీ
- అంగన్వాడీ టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు
- విచారణ జరిపిన ఎంపీడీవో, సీడీపీవో



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు అమలు చేస్తున్న పథకం క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ఉద్యోగుల వల్ల అభాసుపాలవుతోంది. పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం నీకింత.. నాకింత అంటూ అంగన్‌వాడీ టీచర్, ఆయా మధ్య పంపకాల్లో తేడారావడంతో లొల్లి మొదలైంది. ఇద్దరు పరస్పరం ధూషణలకు దిగడంతో విషయం రచ్చకెక్కి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అంగన్‌వాడీసెంటర్లను పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్ విధి నిర్వహణలో నాలుగు నెలలుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని పిల్లల తల్లులు విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ - 5 కు ప్రభుత్వం సరఫరా చేసిన బాలమృతం, బియ్యం, పప్పు తదితర నిత్యావసర సరుకులకు లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు పంపిణీ చేయకుండా అవకతవకలకు పాల్పడడంతో సరుకులు మిగిలిపోయాయి. దీంతో గుట్టుచప్పుడు కాకుండా పంచుకుంటున్న అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆయా సాజిదా బేగంలకు పంపకాల్లో బేధాభిప్రాయాలు రావడంతో విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమయపాలన పాటించడం లేదని ఒకరిపై మరొకరు పరస్పరం వ్యక్తిగత ధూషణలకు దిగారు.

అంతేకాకుండా నీకంటే ఎక్కువ చదువుకున్న నన్ను అందరు ఆయా అని పిలుస్తుంటే నాకు ఇబ్బందికరంగా ఉందని తక్కువ చదువుకున్న నువ్వే ఇంటి ఇంటికి వెళ్లి పిల్లలను తీసుకొని రావాలని అంగన్వాడీ టీచర్ కు ఆయా సాజిదాబేగం చెప్పడంతో నాకే పని చెబుతావా అంటు గత రెండు రోజుల నుండి అంగన్వాడీ సెంటర్లో ఇద్దరి మధ్యలో వాగ్వివాదం చోటు చేసు కుంటుంది. దీంతో మనస్థాపం చెందిన ఆయా పారాసిటమల్ మాత్రలను మోతాదుకు మించి వేసుకోవడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, స్థానికులు స్థానికంగా ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ

కాగా మిగిలిన సరుకుల పంపకాల్లో జరిగిన గొడవ సంగతి ఉన్నతాధికారులకు తెలియడంతో బుధవారం సీడీపీఓ భాగ్య లక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి అంగన్‌వాడీ సెంటర్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గర్భిణీలకు,విద్యార్థులకు అందించవలసిన పౌష్టిక ఆహారాన్ని వారికీ అందించకుండా ఎలా వాటాలు పంచుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేసారు. సూపర్ వైజర్ పర్యవేక్షణ లేకపోవడం వల్లనే మీ ఆటలు సాగుతున్నాయని ముందుగా సూపర్ వైజర్ పై చర్యలు తీసుకుంటేనే అన్ని సెంటర్లు సాఫీగా సాగుతాయన్నారు. సూపర్ వైజర్ నాలుగు నెలల నుండి ఎందుకు తనిఖీ చేయడంలేదో దాని వెనుకున్న ఆంతర్యం ఏంటో అని తెలుసు కుంటామని ఈ విషయాన్ని జిల్లా ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళతామని వారు తెలిపారు.

విద్యారంగ అభివృద్ధికి సహకరించాలి

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్



నవతెలంగాణ-హన్మకొండ

నూతనంగా ఎన్నికైన ప్రభుత్వానికి సహకరిస్తూ విద్యారంగ , ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తమ వంతు తోడ్పాటు అందించవల సిందిగా కలిసి పనిచేద్దామని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయని రాజేందర్‌రెడ్డిని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి , పెండెం రాజు కోరారు. బుధవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి శాలువా, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా విద్యారంగంలో ఎటువంటి పురోగతి లేదని, అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిపై దష్టి పెట్టి సమస్యల పరిష్కారంలో సహకరించాల కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యారంగ అభివద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి యుటిఎఫ్ బాధ్యులను కోరారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డీ.కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సిహెచ్.లింగారావు, చంద్రయ్య, బాధ్యులు బ్రహ్మాచారి , విజయభాస్కర్‌రెడ్డి, పల్లె శ్రీనివాస్, మెరుగు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో 85 శాతం మొక్కలను పెంచాలి

నవతెలంగాణ-కమలాపూర్



నర్సరీనందు 85 శాతం మొక్కలు ఉండేవిధంగా చూసుకోవాలని డిఆర్డిఓ ఏపీడీ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పల్ గ్రామ పంచాయతీ నర్సరీలో నర్సరీ పెంపకం, నిర్వహణపై శిక్షణ కార్యక్ర మాన్ని ఎంపీడీవో గుండె బాబు ఏర్పాటు చేయగా ఏపీడీ శ్రీనివాసరావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి నర్సరీలో 85 శాతం పైగా మొక్కలు ఉండాలని, ఆ గ్రామ అవసరాలకు తగినటువంటి మొక్కల రకాలు మాత్రమే నర్సరీలో పెంచాలని ఏడాదిలో 365 రోజులు మొక్కలు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బంది, వనసేవకులకు విత్తనాలసేకరణ, విత్తనాలు నాటే విధానము, బ్యాగుల్లో మట్టినింపడం మొదలగు అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో శిక్షణఇచ్చారు. నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ జి.విమల, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, వన సేవకులు పాల్గొన్నారు.


15న ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ సమావేశం

నవతెలంగాణ-హన్మకొండ

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన నూతన నిర్మాణం సిద్ధం కావాలని ఎమ్మెస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం హరిత కాకతీయ హోటల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు మంద రాజుమాదిగ, ఎం ఎస్పి జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్

నవతెలంగాణ-సుబేదారి



నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసిన అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ మర్యాద పూర్వకంగా బుధవారం కలిసారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ టీఎస్జీవోస్ యూనియన్ హనుమకొండ జిల్లా తరపున మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ తోట రాజు ,బక్క సరళ ,జిల్లా అధ్యక్షురాలు సరస్వతీ, సుష్మచంద్ర,మనోహర,హేమలత, సంధ్యా రెడ్డి, కళావతి, మమత, మంగళగౌరీ, వై.రమా, స్వరూప, శారద, రమాదేవి, వాణీ, విజయశీల తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇటీవల వరంగల్ వెస్ట్ నియోజకవర్గం నూతన శాసనసభ్యుడిగా ఎన్నికైన నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట ఎమ్మెల్యేగా విజయం సాధించిన కే ఆర్ నాగరాజు ను బుధవారం మండలంలోని ఏబీ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నాగరాజు స్వగహానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుగులోతు కిషన్ నాయక్, హట్య, రమేష్, రాజేందర్, మోహన్, అచ్యుత్, రమేష్, వీరన్న స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ టోర్నీకి లహరి

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కే. లహరి జాతీయస్థాయి ఫుట్‌బాల్ క్రీడలకు ఎంపికైనట్లు పిఈటి కరిత తెలిపారు. ఈనెల 25 నుండి 29 వరకు బీహార్ రాష్ట్రం లో జరగనున్న క్రీడలకు లహరిని ఎం పిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎం శ్రీలత, పిఈటి కరిత, ఎస్ఎంసి చైర్మన్ రవీంద్ర చారి, ఉపాధ్యాయులు అభినందించారు.

దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యేలు రేవూరి, నాగరాజు

నవతెలంగాణ-దామెర



సైలని బాబా దర్గాను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజులు మండలంలోని ఒగ్లాపూర్ సైలెన్ బాబా దర్గాను బుధవారం దర్శించుకున్నారు. నూతన ఎమ్మెల్యేలుగా గెలుపొందిన తర్వాత మొదటిసారిగా దర్గాను దర్శించడంతో దర్గా పీఠాధిపతులు చాదర్ కప్పివారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ సైలని బాబా దర్గాకు 50 సంవత్సరాల చరిత్ర ఉందని దర్గా కులమతాలకు అతీతంగా ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మటి సాంబయ్య దామెర మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, దామెర శంకర్, కిన్నర కోటి, ఆత్మకూర్ మండల నాయకులు, వర్ధన్నపేట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ కాజీపేట

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశం గ ర్వించదగే విధంగా ఎదగాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు.బుధవారం కాజీపేట మండలం కడిపికొండ శివారులో గల కేంద్రీయ విద్యాల యంలో 15వ వార్షిక క్రీడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడులకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారై ప్రారంభించారు, అనంతరం ఆమె మాట్లాడుతు క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అనీ, క్రీడల్లో సమిష్టిగా సాగుతూ చదువుల్లోనూ క్రమశిక్షణ తో రాణిస్తూ జీవితం లో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలన్నారు.క్రీడలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. మానసిక, శారీరక శక్తి పెరగడంతో పాటు, సమగ్రత టీమ్ స్పిరిట్ , సాంఘిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు మెరుగు పడుతాయన్నారు. యోగా, మెడిటేషన్, క్రీడలు బోధనలో తప్పని సరి కావాలన్నారు, కేంద్రియ విద్యాలయ అభివద్ధి కి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శుభషిణి,శ్రీనివాస్, కవిత వెంకన్న విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని మాదాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అధ్వర్యంలో నూతన కాంగ్రెస్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు.నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా శ్రీమంతోజు శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులుగా మొటిక ఐలయ్య, చిలుకాని యాకయ్య, కార్యదర్శిగా గుర్రం అంజయ్య, సహాయ కార్యదర్శిగా కొంగరి గిరి, కోశాధికారిగా గుర్రం రామచంద్రు, సలహాదారులుగా బుచ్చయ్య, యాకయ్య, మల్లయ్య, రతన్, బిక్షపతిలుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, నాయకులు మాసంపల్లి మహేందర్, రవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- గ్రామీణ డాక్ సేవా ఉద్యోగుల సమ్మె



నవతెలంగాణ-జఫర్‌గడ్

సబ్‌పోస్టాఫీస్‌ల్లో పనిచేస్తున్న గ్రామీణ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సమ్మె డిమాండ్లు పరిష్కరించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎనిమిది గంటల డ్యూటీ, పింఛన్ సౌకర్యం కల్పించాలని, సిబ్బందిని రెగ్యులరేషన్ చేయాలని, కుటుంబ సభ్యులకు అనారోగ్యం పాలైతే వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫారసు చేసిన బంచింగ్ అమలు చేయాలని, జిడియస్ సెలవులో ఉన్నపుడు సబ్సిట్యూట్‌ని అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో తపాలా ఉద్యోగులు అంకూస్, వీరూ సాయి, రోహిత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సంపత్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

- సంతాప సభలో ఎమ్మెల్యేలు కడియం, పల్లా



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అకాల మరణం చెందిన జనగామ జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సంపత్ రెడ్డి దశదినకర్మ సందర్భంగా బుధవారం మండలంలోని రాజవరం గ్రామంలో సంపత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సంతాప సభ నిర్వహించారు. ఎమ్మెల్సీ బండా ప్రకాష్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పార్టీ శ్రేణులు, జిల్లా అధికారులు హాజరై ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతాప సభలో కడియం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా, ఉద్యమకారుడిగా సంపత్ రెడ్డి ఎంతో గొప్ప పేరు సంపాదించుకున్నారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం నూతన జిల్లాగా ఏర్పడిన జనగామకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, జెడ్పీ చైర్మన్‌గా మొదటగా నిలిచి గొప్ప పేరుని సంపాదించుకున్నారని గుర్తు చేశారు. ఉద్యమంలో ఎంతో ఓర్పుతో పని చేశారని, అదే తీరుగా పార్టీలో పదవులు వరించినప్పటికీ అంతే ఓర్పుతో పనిచేసి కలివిడిగా నిలిచి నడిచిన నాయకుడని వర్ణించారు. ఏ సమయంలో ఎవరు ఏమన్నా కూడా పట్టించుకోకుండా కలివిడిగా మెదిలిన నాయకుడని వివరించారు.

జిల్లాలో మూడు నియోజకవర్గాలైన పాలకుర్తి, స్టేషన్‌ఘనపూర్, జిల్లా కేంద్రంతో పాటు పార్టీ ప్రతిష్టకు కట్టుబడి గెలుపే ధ్యేయంగా ముందు నడిచిన నాయకుడని తెలిపారు. పార్టీ అధిష్టానం ఏ పిలుపు నిచ్చిన నిబద్ధతతో పనిచేసినవాడన్నారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ తరపున అన్నివేళలా అండగా నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా విద్యా శాఖ అధికారి రాము

నవతెలంగాణ-జఫర్‌గడ్

పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యా శాఖ అధికారి రాము అన్నారు. మండలంలోని కూనూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలను డీఈవో రాము బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 81 మంది విద్యార్థులను ఉద్దేశించి పలు సలహాలు, సూచనలు చేశారు. వార్షిక పరీక్షలో 10 జీపీఏ సాధించడానికి అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. వివిధ సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.గతఎనిమిది సంవత్సరాల నుండి పదవ తరగతిలో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతతో పాటు మండల, జిల్లా టాపర్లుగా నిలిచినందుకు అభినందిస్తూ, ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆభిలాషించారు. పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు చేశారు. పాఠశాలలో ఉన్నతి నిర్వహణపై, పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




దాతల సహకారంతో ఉన్నతంగా రాణించాలి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దాతలు అందించే సహకారాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని జనగామ జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము అన్నారు. మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో ఎస్ఎంసి సభ్యులు చిల్లర భగవంత్ అందించిన ఇడ్లీ పాత్రను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దాతల సహకారం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం అవుతుందని, ఉపాధ్యాయులు ప్రజల భాగస్వామ్యం కొరకు ప్రయత్నం చేయాలన్నారు. ఉప్పుగల్ పాఠశాల అభివృద్ధి ప్రధాన నడుస్తోందని, అందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.కిషన్ కుమార్, యస్. వెంకటపతి, కె.వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్ రెడ్డి, పి.మనోహర స్వామి, ఎస్ఎంసి సభ్యులు చిల్లర భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

శివునిపల్లి ప్రజలకు ఋణపడి ఉంటాను

- ఇన్‌చార్జ్ సర్పంచ్ బూర్ల విష్ణు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



బూర్ల విష్ణు వర్సెస్ తెలంగాణ ప్రభుత్వం అన్నట్లుగా చరిత్రలో నిలిచే అవకాశం తనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ద్వారా అత్యున్నత న్యాయస్థానం అందించిందని శివునిపల్లి 8వ వార్డు సభ్యులు, ఇంచార్జ్ సర్పంచ్ బూర్ల విష్ణు అన్నారు. మండలంలోని శివునిపల్లి గ్రామ పంచాయితీకి ఇంచార్జ్ సర్పంచ్‌గా బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా అయన విలేఖరులతో మాట్లాడుతూ 2019 సాధారణ ఎన్నికల్లో ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో ఎస్టీ రిజర్వేషన్ వద్దంటూ జేఏసీగా ఏర్పడిన సందర్భంలో ఎన్నికలను బహిష్కరించినట్లు పేర్కొన్నారు. రెండో విడత నోటిఫికేషన్ విడుదలలో భాగంగా తాను గ్రామంలో ఎనిమిదవ వార్డు సభ్యుడిగా నామినేషన్ వేసి తన ప్రత్యర్థి పై 43 ఓట్లతో గెలిచినట్లు పేర్కొన్నారు. ఒకే ఒక్క వార్డు సభ్యుడిగా తాను ఉండి, తన శక్తి మేరకు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. 2018 పంచాయతీ ప్రకారం సర్పంచ్, ఉప సర్పంచ్ పోస్టు 15 లేదా నెల రోజులకు మించి ఖాళీగా ఉండకూడదని, పంచాయితీ నియమ, నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా నియమించే అధికారం కలెక్టర్‌కు ఉన్నదనే సమాచారంతో తాను జిల్లా కలెక్టర్, డిపిఓలను సంప్రదించినప్పటికీ చర్యలు చేపట్టకపోవడంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, అర్హత కలిగి ఉంటే ఇన్చార్జి సర్పంచ్‌గా తనను నియమించాలని కోర్టు ఆదేశాలు వెలువడ్డాయని తెలిపారు. ఈ మేరకు బుధవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో డీఎల్పీవో వరప్రసాద్ చేతుల మీదుగా 8వ వార్డు సభ్యులు బూర్ల విష్ణుకు రాబోవు పంచాయితీ ఎన్నికల వరకు ఇంచార్జ్ సర్పంచిగా నియామక పత్రాలు అందజేశారు. తనకు మద్దతుగా నిలిచిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. శివునిపల్లి గ్రామంలో జన్మించడం అదృష్టంగా భావించారు. ఉన్నటువంటి కొద్ది రోజుల్లోగా గ్రామాన్ని ప్రజల సహకారంతో సుందరంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భాదిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని పెద్దమదూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పానుగంటి యాదగిరి తల్లి పానుగంటి కొండమ్మ (65) బుధవారం మరణించగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, సీనియర్ నాయకుడు రుద్రోజు భాస్కరాచారి, గ్రామ అధ్యక్షుడు రుద్రోజు పురుషోత్తం చారితో కలిసి కొండమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యుల పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బోనగిరి నర్సింహ, సీనియర్ నాయకులు కన్న యాదగిరి, మునుగొండ పరశురాములు, మానుపాటి బుగ్గయ్య, పానుగంటి యాదయ్య పానుగంటి ఎల్లయ్య పాల్గొన్నారు.



నర్సరీ మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి

- ఎపీఓ జిల్లా ప్రేమయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నర్సరీ మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని ఎపీఓ జిల్లా ప్రేమయ్య సూచించారు. బుధవారం మండలంలోని శివునిపల్లి నర్సరీలో మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు నర్సరీ పెంపకం నిరంతర ప్రక్రియగా భావిస్తోనే, నర్సరీల నిర్వహణలో బ్యాగ్ ఫిల్లింగ్ విధానంపై తగు సూచనలు, సలహాలు అందించారు. నర్సరీలలో మొక్కల పెంపకం కోసం ప్రైమరీ బెడ్స్‌లో మెళకువలు పాటించాలన్నారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేపట్టేందుకు వాతావరణం అనుకూలంగా ఉన్నందున పనులు సకాలంలో చేపట్టాలని, ప్రగతి చూపాలన్నారు. గ్రామీణ ఉపాది హామీ పనులలో నిర్వహణ లోపాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మందపురం కవిత, గుండె రవీందర్, యాదగిరి, రేణుక, రాజయ్య, బాబు, అమీనా పాల్గొన్నారు.

ఖాకీల్లో బదిలీల టెన్షన్..? పైరవీలు షురూ..?

నవతెలంగాణ-తొర్రూరు

అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి కొలువుతీరింది. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో కొత్త ఎమ్మెల్యే గెలుపొందారు. పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో తొర్రూరు, పెద్దవంగర, రాయపర్తి, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల పోలీస్ స్టేషన్లు వస్తాయి. అయితే రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన ప్రతిసారి పోలీసుల బదిలీలు అనివార్యమైనప్పటికీ ఈసారి గతం కంటే భారీగా బదిలీలు జరుగుతాయనే ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో డీఎస్పీ స్థాయి నుంచి ఎస్ఐల వరకు బదిలీల బెంగ మొదలైందనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఎన్నికల సమయంలో ఒకే పార్టీకి చెందిన వారికి మద్దతు ఇస్తూ ఇతర పార్టీ నేతలను, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టారని కొందరు పోలీసు అధికారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరుగా సదరు పోలీసు అధికారులపై ఇతర పార్టీల నేతలు



విమర్శలు చేసిన సంఘటనలు ఉన్నాయి. దీంతో అలాంటి పోలీస్ అధికారుల బదిలీలు జరుగుతాయా..? లేదా..? అనేది వేచి చూడాల్సి ఉంది. పాలకుర్తి నియోజకవర్గంలో చాలా పోలీస్ స్టేషన్లకు బాగానే డిమాండ్ ఉంది. అలాంటి పోస్టింగులలో సీటు కోసం ఇప్పటికే పైరవీలు ప్రారంభించినట్లు ప్రచారం జరుగుతుంది.

ఎమ్మెల్యేతో పాటు ముఖ్య నేతలకు టచ్‌లోకి వెళ్తున్నట్లు ప్రచారంలో ఉంది. జాతీయ రహదారుల వెంట ఉన్న పోలీస్‌స్టేషన్లతో పాటు ఇసుక అక్రమ రవాణా, భూదందా, జూదం ఇలా సాగే దందాలు జరిగే ప్రాంతాలపై దృష్టిపెడుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

సిఫార్సులతోనే ఇక్కడికి...

డీఎస్పీ స్థాయి నుంచి మొదలుకొని సీఐ, ఎస్ఐ వరకు ప్రస్తుతం పని చేస్తున్న వారంతా బదిలీ అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎన్నికల బదిలీల్లో భాగంగా వచ్చిన వారు కాకుండా గత కొద్ది కాలంగా స్థానికంగా విధులు నిర్వహిస్తున్న మెజారిటీ అధికారులు సిఫారసుతోనే ఇక్కడికి వచ్చినట్లు సమాచారం. ఇలాంటి వారంతా బదిలీపై వెళ్లే అవకాశం ఉంది.

ఎమ్మెల్యే మురళీనాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఎమ్మెల్యే మురళీనాయక్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి బైరు అశోక్ గౌడ్ అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మండలంలోని చిన్ననాగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం నాడు మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బైరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌తోనే సాధ్యమని మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ కార్యాలయాలు త్వరలో ప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్ననాగారం అధ్యక్షులు తుమ్మలపల్లి సతీష్, కాంగ్రెస్ నాయకులు బైరు వెంకటయ్య, బైరు యాదగిరి, గుండ్ల నరసయ్య, బైరి వెంకటేశ్వర్లు, దాసరి ప్రకాష్, చెడపాక యాకన్న, చెడుపాక వెంకన్న, శేఖర్, బైరు వేణు, గుర్రం వెంకన్న, బత్తిని రాములు, చంద్రమౌళి, కుమార్ రెడ్డి, బత్తిని యాదగిరి, మదనా చారి, రణధీర్, మాదగని ఉప్పలయ్య రవి, రమేష్, యాకన్న, జెల్లా అశోక్, చెడపాక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

- జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ



నవతెలంగాణ-గార్ల

సమాజంలో బాలికలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను రూపు మాపేందుకు బాలికల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బేటి బచావో-బేటి పడావో అవగాహన కార్యక్రమంలో అరుణ మాట్లాడుతూ బాలికలు వారి హక్కుల గురించి తెలుసుకుని వారికి ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలని పిల్లలకు మంచి పోషకాహారం అందిస్తే భవిష్యత్తులో పిల్లలు గొప్పగా ఎదుగుతారని చెప్పారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా గురించి తెలియజేశారు.బాలికలు ఏమైనా ఆపదవస్తే హెల్ప్ లైన్ నంబర్లు 1098,181,100,1930 సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, లైంగిక వేధింపుల మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ అధికారిణి ఉషరాణి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ వెంకటేశ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంపూర్ణ, చైల్డ్ లైన్ టీం సరోజ, సిబ్బంది సంధ్యారాణి, రాకేష్, పాఠశాల ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జిల్లా కేంద్రంలో బుధవారం అందజేశారు. బుధవారం మండలంలోని మొత్తం 53 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎమ్. అశోక్ కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చిట్టే వెంకన్న, వాంకుడోత్ కొమ్మాలు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేసీఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం పరామర్శించారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ మంత్రి హరీష్ రావు, ఇతర నాయకులు ఉన్నారు.



సీపీఎస్ రద్దు చేయాలి : టీపీఆర్‌టీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేసి 317 బాధితులకు న్యాయం చేయాలని టీపీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎస్ రద్దు చేసి, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. స్థానికత, సీపీఎస్ రద్దు అంశంను త్వరితగతిన పరిష్కారం చేయాలని, అలాగే మేనిఫెస్టోలో చేర్చిన అన్ని అంశాలను పరిష్కరిస్తేనే ఇది ఉద్యోగుల పక్షాన ఉన్న ప్రభుత్వం అని అందరికీ నమ్మకం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజవర్గ ఎమ్మెల్యేలకి, మంత్రులకు అందుబాటులో ఉన్న ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు ఇవ్వాలని టీపీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతాననీ, అదేవిధంగా ఈ సమస్య పరిస్కారం కోసం తన వంతుగా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే మురళి నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు పులి దేవేందర్ ముదిరాజ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మైస శ్రీనివాస్, సంపత్, శివ ప్రసాద్, సత్యనారాయణ, సాదిక్, కిరణ్, వెంకట్ రెడ్డి, రాజేందర్, విజయ్, రామక్రిష్ణ, సైదులు, రమేష్, శ్రీనివాస్, రామన్న, శ్రీధర్, నరేందర్, ప్రతిభ, మంజుల, మాధవి, మేనక, ప్రతిభ, మౌనిక, విజయ్ కుమార్, రాము, శ్రీధర్, శ్రీశైలం, మురళి తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె

- నిలిచిన తపాల సేవలు

నవతెలంగాణ-గంగరం

దేశవ్యాప్తంగా గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక రెండవ రోజు సమ్మె కొనసాగడంతో తపాల సేవలు నిలిచిపోయాయి. బుధవారం రోజు కొత్తగూడ సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని ఉమ్మడి కొత్తగూడ గంగారం గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె చేపట్టారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల వారికి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, 8 గంటల పని కమలేష్ చంద్ర కమిటీ రూపొందించిన సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని ఉమ్మడి గంగారం, కొత్తగూడ తపాలా ఉద్యోగులు రవికుమార్, లక్ష్మీనారాయణ, శిరీష్ కుమార్, రాములు, నరసింహారావు, స్రవంతి, రామక్క, చంద్రశేఖర్, శిరీష, లక్ష్మణ్, స్వాతి, సునీల్, రహిమ, సుదర్శన్, సాయి, చరణ్, ప్రభాస్, భవాని, రాహుల్ పాల్గొన్నారు.

ఎంపీ కవిత పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ఆమీనాపురం గ్రామ సర్పంచ్ రాజమణి అత్తమ్మ ఇటీవల మృతి చెందగా మహబూబాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత వారి స్వగృహానికి వెళ్లి బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మాజీ మార్కెట్ చైర్మన్ పర్కాల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యాకుబ్ రెడ్డి, పాయిరాల శరత్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
గురువారం | డిసెంబర్ 14, 2023 | www.navatelangana.com

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లా కలెక్టర్ కె.శశాంకను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్‌ను బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్‌కు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఓటు నమోదుకు మరో ఛాన్స్..!

- ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోండి
- మార్పులు, చేర్పులకు సైతం అవకాశం
- జనవరి 5 వరకు దరఖాస్తుల స్వీకరణ,
- ఫిబ్రవరి 8న తుది జాబితా

నవతెలంగాణ-తొర్రూరు

ప్రజాస్వామ్య మనుగడకు ఓటు వజ్రాయుధం అలాంటి ఓటు హక్కు అర్హులైన ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నదే ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశం. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ షురూ అయ్యేవరకు ఓటరు నమోదుకు ఈసీ అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. తాజాగా పార్లమెంటు ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఓటరు జాబితా సవరణపై మరోసారి దృష్టి సారించింది.18 ఏళ్లు నిండిన యువత ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. అయితే ఈ ప్రక్రియ పై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన యంత్రాంగం ఆ దిశగా కార్యాచరణ చేపట్టకపోవడం గమనార్హం. కనీసం ఏలాంటి ప్రకటన విడుదల చేయకపోవడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు.

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతీ ఒక్కరూ పొందాలని ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపడుతుంది. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువత ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. అలాంటి వారు ఫారం ఆరు ద్వారా ఆన్లైన్, ఆఫ్లైన్లోనూ నూతన ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఈ దరఖాస్తులను ఆఫ్లైన్లో బీఎల్వోలు, తహసీల్దార్ కార్యాలయాల్లో నేరుగా అందించవచ్చు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది.

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో...

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటికీ రానున్న ఆరు నెలల వ్యవధిలో వరుస ఎన్నికలు కొనసాగే అవకాశం ఉంది. స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలు వరుసగా జరిగే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈసీ ఇప్పటికే అవసరమైన కసరత్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో 2004ను ఎన్నికల సంవత్సరంగా చెప్పుకోవచ్చు.

కొరబడిన ప్రచారం...

కొత్త ఓటర్ల నమోదుతో పాటు మార్పులు చేర్పులతో కూడిన జాబితా సవరణ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల క్రితమే ప్రారంభమైంది. దీనిపై ఈసీ అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విస్తృత అవగాహన కార్యక్రమాల్లో నిర్వహించడం ద్వారా వీలైనంతమంది యువత ఓటర్లుగా నమోదయ్యే అవకాశం ఉంది.



షెడ్యూల్ వచ్చింది : వినోద్ కుమార్, తహసీల్దార్, తొర్రూరు

ఎన్నికల కమిషన్ నుండి షెడ్యూల్ వచ్చింది. ప్రాసెస్ నడుస్తుంది. తహసీల్దార్ కార్యాలయంలో కానీ, ఆన్లైన్లో కానీ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని తహసీల్దార్ వినోద్‌కుమార్ తెలిపారు.

అంకితభావంతో ప్రజలకు సేవలు అందించాలి

- ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

నవతెలంగాణ-మహబూబాబాద్

పోలీసులు ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. ఎన్నికలలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ప్రతిష్టంగా విధులు నిర్వహించారని, జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించారు. ఇలాగే మున్ముందు ఇదే శక్తితో విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్‌లలో అమలు పరిచే 17 ఫంక్షన్ వెర్టికాల్స్‌లో లోటుపాట్లు గురించి చర్చించారు. ప్రతీ పోలీస్ స్టేషన్‌లో అన్ని ఫంక్షన్ వర్టికల్ అమలు అయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా రెసిప్షన్ సెంటర్, ఈ-కప్ రైటర్స్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ చేయు విధుల గురించి చర్చించారు. తరచూ నేరాలకు పాల్పడే నిందితులను బైండోవర్ చేయాలని, విచారణలో ఉన్న కేసులను త్వరగా ఛేదించాలని, ఈ-చాలన్‌లో నమోదైన కేసులలో జరిమానాల రికవరీ శాతంను పెంచాలని, పోలీస్టేషన్ల వారీగా పోలీసు అధికారులను గతంలో పోలీస్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను పూర్తిగా అడిగి తెలుసుకొన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకొని ముందుకు వెళ్లుటకు తగు సూచనలు చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో బాగా పని చేసే సిబ్బందికి రివార్డుల కోసం నివేదిక పంపించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయంలో ప్రజలు వినియోగించే డయల్ 100 కాల్స్ పట్ల వేగవంతం అయినా స్పందన తప్పక ఇవ్వాలని, తక్కువ సమయంలో సంఘటన స్థలానికి చేరి సేవలు అందించాలని, డయల్ 100 ఫిర్యాదుల పట్ల స్పందించిన సమయం, ముగిసిన సమయం ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా ఆదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీలు తీర్థల సత్యనారాయణ, వెంకటేశ్వర బాబు, సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాస్, ఎస్బి సీఐ బాలాజీ వరప్రసాద్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, డిసిఆర్‌బి సీఐ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



- భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

గత ప్రభుత్వం అనుసరించిన పలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఓడిపోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం తోరూరులోని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో ఐఎఫ్టియు తొర్రూరు ఏరియా కమిటీ సమావేశం ఉపాధ్యక్షుడు రాయిశెట్టి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలని జీతాలతో అష్ట కష్టాలు అనుభవిస్తున్నారన్నారు. వారందరినీ పర్మినెంట్ చేయటానికి కావలసిన చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపక్రమించాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. హమాలీ అండ్ మిల్ ఆపరేటర్స్‌కు ఉపాధి భద్రతతో కూడిన చట్టాన్ని తీసుకురావాలని, కనీస వేతనం అమలయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. భవననిర్మాణ కార్మికులకు ఇస్తున్న వివిధ రకాల ప్రోత్సాహక నిధులను రెట్టింపు చేయాలని రవి కోరారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణాల వల్ల ఉపాధి కోల్పోతున్న లక్షలాది మంది ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కోరారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర ఉపాధి భద్రతతో కూడిన చట్టం చేయాలని లేదంటే తెలంగాణలో గత ప్రభుత్వానికి పట్టిన గతే కేంద్రంలోని బిజెపికి పడుతుందని రవి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎఫ్టీయూ తొర్రూర్ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి షరీఫ్, కోశాధికారి సేగ్గం వెంకన్న, కార్యవర్గ సభ్యులు బీసు సుధాకర్, గుండాల సోమ నరసయ్య, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీ రామ్ పుల్లయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల మహేందర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు, బొమ్మరాబోయిన కుమార్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించాలి..!

- బీఎస్పీ మహిళా జిల్లా కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ



మున్సిపల్ పట్టణ కేంద్రంలోని డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం క్యాంపు కార్యాలయంను వెంటనే ప్రారంభించి అందుబాటులోకి తేవాలని బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఆమె పరిశీలించారు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నూతన హంగులతో నిర్మించిన భవనం ఎందుకు ప్రారంభించడం లేదని ఆమె ప్రశ్నించారు. వాస్తుదోషం ఉందని ప్రచారం జరుగుతున్నట్లు తెలుస్తోందని ఇది సరైనది కాదన్నారు. మనదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ముందుకు పోతున్న సమాజం, మూఢ విశ్వాసాల పట్ల నమ్మకం ఉంటే ఉండొచ్చు కానీ, ప్రభుత్వ ధనంతో నిర్మించిన కోట్ల రూపాయల విలువగల భవనం నిరుపయోగంగా ఉంచడమేమిటని ఆమె ప్రశ్నించారు. వాస్తు పేరుతో ఇంత మంచి భవనాన్ని ప్రారంభించకపోవడంలో ఆంతర్యం ఏమిటో అధికారులు తేల్చి చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ దీనిపై స్పందించాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పేదలకు, రైతులకు, కార్మికులకు ప్రజల సౌకర్యం కోసం ఉద్దేశించి భవనం నిర్మిస్తే మాజీ రెడ్యా నాయక్ ఇన్ని రోజులు మీనమేషాలు లెక్కించారాని, అంత అహంకారంతో ఉన్న ఆయనను ప్రతిపక్షంలో ప్రజలు కూర్చోబెట్టారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజమైన నాయకులను గుర్తించకపోవడం వల్లే ప్రజలు ఆయనకు తగిన బుద్ధి చెప్పినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా ప్రజలకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నితిన్, శ్రీను నాయక్, ఎడ్లరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన పేరెంట్స్ కమిటీ

నవతెలంగాణ-మరిపెడ



జిల్లా అధికారులతో మాట్లాడి సాంఘిక సంక్షేమ (బాలికల) గురుకుల పాఠశాల సమస్యల పరిష్కారం చూపుతానని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ అన్నారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలో నరసింహులపేట సోషల్ వెల్ఫేర్ (బాలికల) గురుకుల పాఠశాల, పేరెంట్స్ కమిటీ, అధ్యాపక బృందం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. పేరెంట్స్ కమిటీ నాయకులు ఎమ్మెల్యేకు గురుకుల పాఠశాలలో బాలిక విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. ఈగురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 560 మంది విద్యార్థులు చదువుతున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. పిల్లలు కూర్చోవడానికి బల్లాలు లేవని నేలపైనే కూర్చొని చదువుకోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలం లేదని ఉన్న గ్రౌండ్‌లోనే మట్టి పోయించాలని కోరారు. ఇతర మౌలిక వసతులు సౌకర్యాలు సక్రమంగా లేవని వారు ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో పలు సందర్భాలలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమస్యలను విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ స్పందిస్తూ త్వరలో జిల్లా అధికారులతో సమస్యలను తెలుసుకొని సాధ్యమైనంత వరకు అమలుకు కృషి చేస్తానని పేరెంట్స్ కమిటీకి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ వాణి, అధ్యాపక బృందం, పేరెంట్ కమిటీ అధ్యక్షులు ఉపేందర్, కార్యదర్శి బాషిపంగు శ్రీరాములు, కొండ్ర పరుశురాములు, జిన్నా అప్పయ్య, జనక శైలజ, దరువు వెంకటేష్, అయినాల వెంకన్న, దాసరి వెంకన్న, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



ప్రత్యేక రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలి

- రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో రజక వృత్తిదారులు వృత్తిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో వలసలు వెళ్లి పట్టణాలలో బ్రతుకులు వెల్లదీస్తున్నారని, రజక వృత్తిదారులకు సొంత గ్రామాలలో వ్యాపారాలు చేసుకునేలా ప్రత్యేక రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని రజక వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య ప్రభుత్వాన్ని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలిచి తొర్రూరు పట్టణ కేంద్రానికి వచ్చిన సందర్భంగా బుధవారం తొర్రూరు మండల రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఝాన్సీ యశస్విని రెడ్డికి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న కష్ట, నష్టాల గురించి సారయ్య ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి వివరించారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండింటిని నెరవేర్చడం జరిగిందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ముందుకెళ్తుందని, 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన తెలంగాణ అభివృద్ధిని మరిచి తెలంగాణ అభివృద్ధి అంతా ఫామ్ హౌస్‌కే పరిమితం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా రుణపడి ఉంటుందన్నారు. రజక వృత్తిదారులు వృత్తిని కోల్పోయి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తి దారుల సంఘం గౌరవ సలహాదారులు మచ్చ బిక్షం, మండలాధ్యక్షుడు నిమ్మల సోమయ్య, కార్యదర్శి పొడగంటి శేఖర్, నాయకులు ఓరుగంటి సైదులు, సట్ల చంటి, మచ్చ రవీందర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

చిందుయక్షగానం కళాకారులకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

కేంద్ర సంగీత నాటక అకాడమీ న్యూఢిల్లీ వారు భారతదేశ సనాతన సంస్కృతి సంప్రదాయాలకు ఆలవాలమైన సంప్రదాయ వృత్తి కళలను భవిష్యత్తు తరాలకు అందించే ప్రతిష్టాత్మక కార్యక్రమం కళా దీక్ష కార్యక్రమాన్ని సంగీత నాటక అకాడమీలోని మేఘదూత్ థియేటర్‌లో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుశిష్య పరంపర స్కీంకు తెలంగాణ రాష్ట్రం తరపున ఎన్నికైనటువంటి మండల కేంద్రానికి చెందిన గడ్డం శ్రీనివాస్ చిందు యక్షగానం, పులి యాదగిరికి (బైండ్ల కథ) కేంద్ర మంత్రి గురు సత్కారంతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ చైర్మన్ సంధ్య పురస్కా, కేంద్ర సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి ఉమా నందూరి, తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త ఉస్తాద్ ఒగ్గు రవి పాల్గొన్నారు.





ప్రజలు పబ్లిక్ టాయిలెట్స్‌ను ఉపయోగించుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలు ప్రజా మరుగుదొడ్లను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కోరారు. బుధవారం స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహిస్తున్న క్లీన్ టాయిలెట్స్ క్యాంపేన్‌లో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానంద సెంటర్‌లోని పబ్లిక్ టాయిలెట్స్ వద్ద ముగ్గులు వేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి మాట్లాడుతూ పట్టణ ప్రజలు, వేరే ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకోవాలని, పట్టణాన్ని బహిరంగ మాలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చుట కొరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, 13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, మెప్మా డీఎంసీ విజయ, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, ఈఈ క్రాంతి, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.



వీఆర్ఏల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

14 నుండి తెలంగాణ శాసనసభ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో గత కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీఆర్ఏల సమస్యలపై ఆయా మంత్రులతో మాట్లాడి అవసరమైతే అసెంబ్లీలో చర్చిస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రామచందర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.అనంతరం వీఆర్ఏల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. గ్రామస్థాయి నుండి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయుటలో మా పాత్ర కీలకమని మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు సీఎం రేవంత్ రెడ్డికి తెలియపరచి అసెంబ్లీలో మీ సమస్యల పరిష్కారం గురించి గలమెత్తుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల యూనియన్ అధ్యక్షుడు తుళ్ళ ఉస్సేన్, వీఆర్ఏలు నాగమణి, వినయ్, రాజు, నాగరాజు, తిరుపయ్య, ప్రణయ్, విజయ, ఖాదర్ సురేష్, తదితులు పాల్గొన్నారు.



పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లో అమలు చేస్తామని పేదలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలో కాంగ్రెస్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను డాక్టర్ మురళి నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ రాబోయే విడతలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా కానుకగా ఇస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన వారిని గుర్తించి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, అలాగే ఏలాంటి అవకతవకలు లేకుండా డైరెక్టుగా లబ్దిదారుడి దగ్గరికి చేరే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే ప్రతి నిరుపేద మహిళను ఆదుకుంటామని, ఏలాంటి సమస్యనైనా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మురళీ నాయక్ తెలిపారు.



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. బుధవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని టిపిటిఎఫ్ భవనంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య అధ్యక్షతన డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ నూతన ప్రభుత్వం మేనిఫెస్టిలో పొందుపరిచిన విధంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, మెగా డీఎస్సీ వేసి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. డిసెంబర్ నెలలో టిపిటిఎఫ్ డివిజన్ స్థాయి సభ ఏర్పాటు చేసేందుకు తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు, దంతాలపల్లి, నరసింహులపేట మండలాల బాధ్యులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. దీర్ఘకాలంగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, పెద్దవంగర మండలాధ్యక్షులు సతీష్, సీనియర్ నాయకులు వెంకట్రాం నరసయ్య, కొండం జనార్ధన్, రవీందర్ రెడ్డి, రమేషు, చందా రవీందర్, భోగ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కనకయ్య గెలుపుపై స్వీట్లు పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన సందర్భంగా, ఇల్లందు నియోజకవర్గంలో కనకయ్యను అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో బుధవారం మండలంలోని కస్తూరిబా స్కూల్, జిల్లా పరిషత్ గర్ల్స్ అండ్ బాయ్స్ స్కూల్, కాలేజీల, హాస్పిటల్, తహసీల్దార్ కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి : ఏఓ చేరాలు



నవతెలంగాణ-మంగపేట

తుపాను వల్ల మిర్చి, వరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారినికి కృషి చేస్తామని మండల వ్యవసాయ అధికారి చేరాలు అన్నారు. మండల ప్రత్యేకాధికారి తులా రవి, ఎంపిడిఓ కర్నాటి శ్రీధర్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్‌లతో కలిసి వ్యవసాయాధికారి చేరాలు బుధవారం మండలంలోని రాజుపేట, వాడగూడెం, కత్తిగూడెం గ్రామాల్లో పర్యటించి మిర్చి పంటలను సందర్శించారు. ఈసంధర్బంగా వారు రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయాధికారి చేరాలు మాట్లాడుతూ మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు.

హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల తనిఖీ



నవతెలంగాణ-మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని హెల్త్ వెల్‌నెస్‌సెంటర్‌లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించి గ్రామాల్లోని ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అన్వేషిని , జిల్లా క్వాలిటీ మేనేజర్ డాక్టర్ భానుకుమార్, స్థానిక డాక్టర్ సందీప్, డీపీవో చిరంజీవి, డీడీఎం మధుబాబు తదితరులు పాల్గొన్నారు

మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళలు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు బుధవారం మహాలక్ష్మీ పథకంలో భాగంగా నేరేడుపల్లి నుండి భూపాలపల్లికి బస్సు సర్వీస్ ను నేరేడుపల్లి గ్రామంలో రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. అంతకుముందు భూపాలపల్లి బస్టాండ్ నుండి నేరేడుపల్లి వరకు ఆర్టీసీ డిపో మేనేజర్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జంగేడు, సెగ్గంపల్లి, కాసింపల్లి గ్రామాల మీదుగా నేరేడుపల్లి వరకు ప్రయాణం చేసిన ఎమ్మెల్యే మార్గమధ్యలో ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పూలమాలతో ఘన స్వాగతం పలికి, శాలువాలతో ఘన సన్మానం చేశారు. మహిళలు ఆధార్ కార్డు చూపించి, రాష్ట్రంలో ఎక్కడి నుండి, ఎక్కడికైనా



ప్రయాణం చేయవచ్చునిఎమ్మెల్యే సూచించారు అనంతరం జంగేడు, సెగ్గంపల్లి, కాశింపల్లి, నేరేడుపల్లి, వజినేపల్లి, గొర్లవీడు తండ, గొర్లవీడు, కొంపల్లి తండా, కొంపల్లి గ్రామాలలో ఆయా గ్రామ కమిటీల నాయకులు ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు భూపాలపల్లి లోని క్యాంప్ ఆఫీస్ లో ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేసి ప్రతి బుధవారం నేనే స్వయంగా దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలన్నింటినీ, భూపాలపల్లిలో తప్పక అమలు చేస్తామని తెలిపారు ఎన్నికల్లో నాకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, అసెంబ్లీకి పంపిన నియోజకవర్గం ప్రజలందరికీ రుణపడి ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



రవాణా రంగ కార్మికులకు
సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవి స్తున్న 20 లక్షల మంది రవాణా రంగ కార్మికులను ఆర్థికంగా సామాజికంగా అందుకోవడానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ శ్రామిక భవన్ లో ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం అకుదారి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్బంగా ముఖ్య అతిథిగా హాజరైన పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ కొత్తగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం స్వాగతిస్తున్నాం కాని దాని పేరుతో నష్ట పోతున్న ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈసందర్బంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు, జిల్లా అధ్యక్షులుగా తెప్ప రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అకుదారి రమేష్, ఉపాధ్యక్షుడిగా చెరుపల్లి సాంబయ్య, సహాయ కార్యదర్శిగా యార సురేందర్, కోశాధికారిగా ఎం.డీ.సూబన్ లతో పాటు 10 కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా సమావేశం ఎన్నుకుంది. ఈసమావేశంలో కుమారస్వామి, రాజేందర్, మధుకర్, రాజబాబు, యువరాజ్, కుమార్, సుధాకర్, బాపు రావు తదితరులు పాల్గొన్నారు.



కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించిన డీఈఓ

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని బుధవారం మండలంలోని కేజీబీవీ తాడ్వాయి, జెడ్పీహెచ్ఎస్ కాటాపూర్ పాఠశాలను సందర్శించి పరిశీలించారు. సందర్భంగా విద్యాశాఖ అధికారి పాణిని మాట్లాడుతూ పాఠశాలలో అమలవుతున్న ఉన్నతి కార్యక్రమాన్ని అందరూ ఉపాధ్యాయులు అనుసరించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలని, విద్యాశాఖ రూపొందించిన తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ అందరూ ఉపాధ్యాయులు డౌన్‌లోడ్ చేసుకొని విద్యార్థుల ప్రగతిని ప్రతినెల అప్‌లోడ్ చేయాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. కాటాపూర్ హైస్కూల్‌లో వివిధ తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు అందరూ విద్యాశాఖ సూచించిన మార్గదర్శకాలను అనుసరించి విద్యార్థులను అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి వారి సర్వతోముఖాభివృద్ధి పాటు పడాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పీఏసీఎస్‌చైర్మన్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి రైతులు, సిబ్బందితో కలిసి బుధవారం సందర్శించారు. ఈసందర్బంగా రైతులతో మాట్లాడారు. ఆయనవెంట సీఈఓ రాజబాబు, రైతులు తదితరులు ఉన్నారు.

కేటీఆర్ తొందర పడకు అసలు కథ ముందుంది : మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

కేటీఆర్ అప్పుడే తొందరపడి విమర్శలు చేయకండి... అసలు కథ ముందుందని కేటీఆర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క విమర్శించారు. బుధవారం అసెంబ్లీ లాబీలో సీతక్క మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండు రోజులలో కీలక హామీలు అమలు చేస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు నింద తమపై వేస్తుందంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సాధ్యం కాని హామీలు ఇచ్చారన్న వ్యాఖ్యాలను ఆమె తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నేతలకు అంత తొందర పాటు వద్దన్నారు. అధికారం పోయిందన్న బాధ కేటీఆర్‌ను వెంటాడు తోందన్నారు. అయితే తాము ఇస్తా అన్న దానికి బీఆర్ఎస్ వాళ్ళు పెంచి చెప్పారు కదా? అని ప్రశ్నించారు. కాగా కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టంచేశారు. ఒక్కో హామీని క్రమపద్ధతిలో అమలు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. రైతులకు ఇచ్చిన ప్రతి మాట నిల బెట్టుకుంటామని తెలిపారు. కాంగ్రెస్‌ను గెలి పించినందుకు ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు.



ఏజెన్సీలో మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్ త్రిపాఠి

నవతెలంగాణ -తాడ్వాయి

ఏజెన్సీలో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి మెరుగైన వైద్య సేవలందించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండలంలోని కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్యతో కలిసి పీహెచ్‌సీని అస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. స్టోర్ రూమ్, మెడికల్ రూమ్, వైద్య సిబ్బంది హాజరు రిజిష్టర్‌లను, ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఔట్ పేషెంట్ డిపార్టుమెంట్‌ను తనఖీ చేశారు. పారిశుద్యం పనులు, పరిసరాలను కూడా పరిశీలించారు. ఈసందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ లింగాల-బంధాల ఏజెన్సీలోని కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. సమయపాలన పాటించకుండా విధులు సక్రంగా నిర్వర్తించకుంటే చర్యలు తప్పవన్నారు. ఆసుపత్రికి వచ్చు పేషంట్లలో ప్రత్యేకమైన వ్యాధులు గురించి ఆరా తీశారు. అత్యవసరమైన కేసులను రెఫర్ చేయు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులు నిల్వ ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు స్టాక్స్ మెయింటేన్ చేయాలని, జిల్లాలోని స్టోర్స్ నుండి అత్యవసర మందులను తెప్పించుకోవాలని ఆదేశించారు. వైద్యాధికారి డాక్టర్ గౌతమ్



ఆసుపత్రికి ప్రహరీ గోడ అవసరం ఉందని కలెక్టర్‌కు తెలుపగా ప్రహరీకి సంబంధించిన ఎస్టిమేషన్‌తో ప్రపోజల్స్ సమర్పించాలని సంబంధిత ఎంపీడీవోకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో సత్యాంజనేయప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఏఎన్ఎంలు, ఆశాలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



2023-24 సంవత్సరానికి గాను జరగబోయే పదవతరగతి పరీక్షలలో జిల్లాలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులతో , విద్యాశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. ఈసందర్బంగా కలెక్టర్ భవేష్‌మిశ్రా మాట్లాడుతూ2023-24 సంవత్సరంకు గాను జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మొత్తం 3528 మంది పదోతరగతి చదువుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థులను తక్షణం గుర్తించి వారిని ఏబిసి క్యాటగిరిగా విభజించి వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లక్ష్యా,అభ్యాస దీపిక అనే ప్రత్యేక స్టడీ మెటీరియల్ ఇచ్చి వారిని చదివించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు ఏ సబ్జెక్ట్ లో వెనుక పడ్డారో కనుక్కొని రోజులో ఉదయం 1గంట సాయంత్రం 1 గంట అదనంగా క్లాసులు నిర్వహించాలని తెలిపారు. గతంలో మాదిరిగానే స్పెషల్‌క్లాస్ లలో చదువుకునే విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. పాఠశాలకు వివిధ కారణాల తో గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గుర్తించి అవసరం అయితే వారి తల్లిదండ్రుల తో మాట్లాడి ప్రతీ రోజు పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాన్నారు. ఇప్పటికే అవసరమైన పాఠశాలలలో విద్యా వాలంటీర్లను కూడా నియమించడం జరిగిందన్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పిల్లల చదువు గురించి చర్చించి ఇంటి వద్ద కూడా రాబోయే 3నెలలు పూర్తి స్థాయిలో చదివించేందుకు కృషి చేయాలన్నారు. 2023-24 సంవత్సరానికి గాను జరగబోయే పదవతరగతి పరీక్షలలో మన జిల్లాను మొదటి స్థానంలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని భావేష్ మిశ్రా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, సెక్టరియల్ ఆఫీసర్, కిషన్‌రావు, ఎంఈఓలు, హెచ్‌ఎంలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు సకాలంలో పూర్తి చేయాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని రాంనగర్ బ్రిడ్జి వద్ద చేపట్టిన అప్రోచ్ రోడ్డు పనులు, గైడింగ్ వాల్ పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండలంలోని రాంనగర్, రామన్నగూడెం బ్రిడ్జి వద్ద జరుగుతున్న అప్రోచ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఏటూరునాగారం నుంచి కమలాపురం వరకు అవుతున్న పనులను తనిఖీ చేశారు. వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. బురద లేకుండా చూడాలని, వాహనాలు సజావుగా వెళ్లేలా కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. పనులను పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇటీవల గర్భిణిని 108 వాహనంలో తరలించే క్రమంలో బురదలో ఇరుక్కుపోవడం, శిశువు మృతి చెందడంపై ఆరా తీశారు. మట్టి లేకపోవడం వల్ల పనులు పూర్తి కాలేదని కాంట్రాక్టర్ చిప్ప అశోక్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మట్టి కోసం అనుమతి కోరుతూ దరఖాస్తు



చేసుకుంటే వెంటనే అనుమతి తహశీల్దార్ ఇస్తారని, పనులు వేగంగా అయ్యేలా చూడాలన్నారు. ఆమె వెంట పీఆర్ డీఈఈ రవీందర్, తహసీల్దార్ సజన్, ఏఈ అశ్విన్, నాయకుడు గారె ఆనంద్, కాంట్రాక్టర్ చిప్ప అశోక్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులు సాధించిన ఘనత ఎఐటీయూసీదే : కొరిమి రాజ్‌కుమార్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



కార్మిక హక్కులు సాధించిన ఘనత సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)కే దక్కుతుందని, ఆ విషయం గత చరిత్ర చూస్తే తెలుస్తుందని ఆసంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే-గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐటీయుసీ 80 సంవత్సరాల చరిత్ర కలిగిన విశ్వసనీయ కార్మిక సంఘం అన్నారు. సింగరేణి లాభాల బాట, దీపావళి బోనస్ లాంటి అనేక హక్కులను సాధించిన ఘనత ఏఐటీయూసీదే నన్నారు. అధికార పార్టీ గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ గడిచిన 10 ఏళ్లలో కార్మికులకు చేసిందేమీ లేదని విమర్శించారు. టీబీజీకేఎస్ నాయకులు గడచిన 10 ఏళ్లలో స్ట్రక్చర్ మీటింగులు పెట్టకుండా, కార్మిక సమస్యలపై పోరాడాల్సిన గుర్తింపు సంఘం బాధ్యతలు విస్మరించిందని అన్నారు. నూతన బొగ్గు గనులకు పర్మిషన్ గురించి టీబీజీకేఎస్ ఏనాడు మాట్లాడలేదన్నారు. అనేక గనులను ప్రైవేటుపరం చేస్తున్న పట్టించుకోలేదని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో సింగరేణికి చెల్లించాల్సిన వేలకోట్ల బకాయిలను చెల్లిం చకపోయినా నోరు మెదపని టీబీజీకేఎస్‌కు బుద్ధి చెప్పి ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని అధిక మెజారిటీతో గెలి పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, సహాయక కార్యదర్శి గంగసరపు శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ తోట రాంచందర్, బ్రాంచ్ నాయకుడు నూకల చంద్రమౌళి, ట్రేడ్స్ మెన్ ఇన్‌ఛార్జ్ రవికుమార్, రాజ్‌మహమ్మద్, ఫిట్ సెక్రటరీ మాటేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాయినిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీఓ తనిఖీ

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం రాయినిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పిఓ ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీర్లు చేపట్టిన మరమ్మత్తు పనులు పూర్తి చేయడం, తరగతి గదులను పరిశీలించడం, టైం టేబుల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయడం తదితర అంశాలపై ప్రధానో పాధ్యాయులతో ఆరా తీశారు. స్కూల్‌లో సోలార్ వాటర్ హీటర్ లభ్యత, ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనితీరు, నిర్వహణపై హెడ్ మాస్టర్‌తో ఆరా తీశారు. నీటిని వృథా చేయకుండా పొదుపు చేసేలా కార్మికులకు సరైన మార్గదర్శకత్వంపై హెడ్ మాస్టర్, వార్డెన్‌లను ఆదేశించారు. వంటగదిలో వండిన ఆహారం, దాని రుచిని పరిశీలించారు. మార్గదర్శకాల ప్రకారం మెనూని అనుసరించడంపై వార్డెన్‌తో విచారించారు. విద్యార్థులందరికీ తగినంత ఆహారాన్ని అందించడం, డైనింగ్ హాల్‌లో మెను చార్ట్‌ను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యి సిలబస్ పూర్తి చేయడం, ఫార్మేటివ్ అసెస్‌మెంట్-1, 2లో వచ్చిన మార్కులు, సబ్జెక్ట్ బోధించడంలో ఏవైనా సమస్యలు, అన్ని సబ్జెక్టులపై సరైన అవగాహన మొదలైనవి అడిగి తెలుసుకున్నారు. తక్కువ పనితీరు ఉన్న విద్యార్థులకు క్రమం తప్పకుండా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులను ఆదేశించారు. కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేసి, సిస్టమ్‌ల లభ్యతపై అమెజాన్ కంపెనీ బోధకుడితో విచారించారు. ఇది సరైన నిర్వహణ, విద్యార్థులందరికీ ప్రాథమిక బోధన అందించేలా చూడాలని ఆదే శించారు.

ఊరట్టం ఆశ్రమ పాఠశాలను తనిఖీ


నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని ఊరట్టం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ను బుధవారం ఏటూర్ నాగారం ఐటీడీఏ పీవో అంకిత్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించారు. విద్యార్థుల స్నానాలకు వేడి నీరు, ఆర్వో వాటర్, ప్లాంట్ సౌకర్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. సిస్ట మ్‌లు బాగా పనిచేస్తున్నాయని తెలుసుకున్నారు. వంట గదిలోని ఆహార పదా ర్థాలను పరిశీలించారు. ఆహారపదార్థాలు నాణ్యమైన కూరగాయలు అందించాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సంభాషించి ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు ఒకటి రెండు పూర్తయిన వివరాలు ఆరా తీశారు. పదవ తరగతి విద్యార్థుల యాక్షన్‌ప్లాన్, విద్యార్థుల రోజు వారి కార్యక్రమాలపై హెడ్మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి ఉత్తీర్ణత 100 శాతం పాస్ అయ్యేలా కృషి చేయాలన్నారు. కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ మార్గదర్శక ప్రకారం రాత్రి స్టడీ అవర్స్ మెనూ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. వేడి వేడి పౌష్టికరమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు సంక్షేమం, భద్రత కోసం హాస్టల్ నిర్వహణ మార్గదర్శకాలు అనుసరించాలని ఆదేశించారు. విద్యార్థుల టాయిలెట్, వంటగది బ్లాక్‌లు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం ఈసం రమేష్, వార్డెన్ సిద్ధబోయిన స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సభలో సమస్యల వెల్లువ

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన కమలాపురంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ అధ్యక్షతన బుధ వారం నిర్వహించిన గ్రామ సభలో ప్రజల నుండి గ్రామ సమస్యలు వెల్లు వెత్తాయి. గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని, నూతన వాటర్ ట్యాంక్ నిర్మించడంతో పాటు తీవ్ర తరమైన కోతుల బెడద తొలగించాలని, రైతులకు ధాన్యం ఆరబో సుకునేందుకు స్థలం కావాలని కోరారు. అంతేకాక కమలాపురం ఆరోగ్య ఉప కేంద్రం, సాయిబాబా దేవాలయానికి మధ్యలో ఉన్న మాంసపు దుకాణాలను అక్కడి నుండి తొలగించి వేరే చోట ఏర్పాటు చేయాలని గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి అరుణ్ దృష్టికి తీసుకు వచ్చారు. ప్రజా సమస్యలు విన్న కార్యదర్శి ఉన్నతాధికారుల సహకారంతో దశల వారిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



టెన్నీకాయిట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రస్థాయి టెన్నీకాయిట్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన జాకారం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, యాదగిరి అధ్యాపక బృందం బుధవారం కళాశాల ఆవ రణలో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఏడు జోన్ల రాష్ట్ర స్థాయి క్రీడలు యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 9 నుండి 12 వరకు గురుకుల పాఠశాలల రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించారు. సంక్షేమ గురుకుల పాఠశాల(జాకారం) విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. టెన్నికాట్ విభాగంలో అండర్ -14, అండర్- 17, అండర్ -19 టెన్నికాట్ మూడు విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి భువనగిరి ఆర్డిఓ హి అమరేందర్, ఆర్సిఓ ఎస్. రజిని, డిసిఓ శ్రీరాం శ్రీనివాస్, ప్రిన్సిపల్ లక్ష్మణాచారి చేతుల మీదుగా బహుమతులు పొందారు. సదరు విద్యార్థులతోపాటు ఫిజికల్ డైరెక్టర్ వి.రవిని, పిటిఈ పి భాస్కర్‌ను ప్రిన్సిపల్ యాదగిరి, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ పిచ్చి రెడ్డి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, సీనియర్ అధ్యాపకులు కే.సురేష్ బాబు, పి రామ్‌రెడ్డి, ఆర్ సత్యం, బాలకృష్ణ, రాజునాయక్ అభినందించారు.

ఎడవల్లిలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



మండలంలోని ఎడపల్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసం దర్బంగా వివిధ అనారోగ్య సమ స్యలు కలిగిన 24మందిని పరీక్షించి అందులో ఇద్దరికి రక్త నమూనాలు సేకరించి అందరికి మందులు పంపిణీ చేశారు. కీటకజనిత వ్యాధులు, వాటి వల్ల కలిగే అనర్థాలు, దోమలు పెరగ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. అనంతరం గ్రామంలో డ్రై డే నిర్వహించి వివిధ వ్యాధుల పట్ల అవగాహనా కల్పించారు. ఈమెడికల్ క్యాంపులో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఎఎన్ఎం వెంకటమ్మ, ఆశా వర్కర్స్ మల్లేశ్వరి, ప్రజలు పాల్గొన్నారు.

ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేయూత

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలం యామన్ పల్లి గ్రామానికి చెందిన బౌతు రాజయ్య ఊపిరితిత్తుల సమస్య తో భాదపడుతుండగా బుధవారం మంత్రి శ్రీధర్ బాబుకు సంప్రదించారు. స్పందించిన శ్రీధర్ బాబు హనుమ కొండలోని చక్రవర్తి ప్రైవేట్ హాస్పిటల్‌కి పంపించి వైద్య సిబ్బందితో మాట్లడటం జరిగింది. మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వైద్యులను కోరడం జరిగింది.మంత్రి శ్రీధర్ బాబు కు కుటుంబ సభ్యులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | డిసెంబర్ 14, 2023 | www.navatelangana.com

సాదాబైనామాలకు మోక్షం లభించేనా.. ?

- మూడేళ్ళ క్రితం దరఖాస్తులు స్వీకరించిన గత ప్రభుత్వం
- చట్ట బద్ధత కల్పించడంలో జాప్యం

నవతెలంగాణ-మల్హార్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన చింతల తిరుమల ఒక రైతువద్ద రెండెకరాల వ్యవసాయ భూమిని 2013లో కొనుగోలు చేసి తెల్ల కాగితంపై విక్రయ ఒప్పంద కాగితం రాసుకున్నారు. 2020లో సాదా బైనామాలకు చట్టబద్ధత కల్పించడానికి గత ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. రిజిస్ట్రేషన్ చార్జీలు కలిపి వస్తాయని తిరుమల సాదాబైనామా కింద దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికి ఆమె దరఖాస్తు పెండింగ్ లోనే ఉంది. ఇది ఒక తిరుమలకు ఎదురైనా సమస్య కాదు. సాదాబైనామా కింద దరఖాస్తు చేసుకున్న ఎంతోమందికి తప్పని నిరీక్షణ. వ్యవసాయ భూములు క్రయవిక్రయాలకు సంబంధించి సాదాబైనామాలు రాసుకున్నారు. తక్కువ రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లిస్తే అలాంటి భూములకు చట్ట బద్ధత కల్పిస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. అలాగే



కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని, ఎలాంటి భూముల సమస్య ఉన్నా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సాదా బైనామాలకు యాజమాన్య హక్కుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారు ఆశలు పెంచుకున్నారు. వ్యవసాయ భూములు కొనుగోలు చేసినవారికి రిజిస్ట్రేషన్ చార్జీల భారం తగ్గించడానికి అనేక విడతల్లో సాదాబైనామా విధానాలను అమలు చేశారు. చివరిసారిగా 2020లో సాదా బైనామాలకు దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించడంతో మండలంలో 2,356 వినతులు అందాయి.

చర్యలు తీసుకొని ప్రభుత్వం..

సాదాబైనామాలకు యాజమాన్య హక్కులను కల్పించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకో కపోవడంతో తహసీల్దార్ కార్యాలయాల్లో వేలాది దర ఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి. 2019లో రెవెన్యూ చట్టాన్ని సవరించడంతో సాదాబైనామాలకు చట్ట బద్ధత ఎలా కల్పిస్తారని కోర్టు ప్రశ్నించింది. దీనికి స్పందించిన ప్రభుత్వం చివరిసారిగా సాదాబైనామాలకు అవకాశం కల్పించాలని విన్నవించింది. ఇందుకు అనుగుణంగా మార్గ దర్శకాలను జారీ చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈప్రక్రియ ముందుకు తీసుకెళ్లక పోతే కనీసం రిజిస్ట్రేషన్ చేసి మ్యుటేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఏళ్ళ తర బడి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల వ్యవసాయ భూములు కొనుగోలు చేసిన వారు పంటల రుణాలు, రైతుబంధు, రైతు బీమాలకు దూరం అవుతున్నారు. కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సాదా బైనామాల సమస్యలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బడి బయట పిల్లలెందరో ?

- జనవరి 10వరకు ఇంటింటా సర్వే
- 6 నుంచి14 ఏళ్లలోపు....
- 15 నుంచి 19 ఏళ్లలోపు

వారిని గుర్తించనున్న విద్యాశాఖ

నవతెలంగాణ-మల్హార్‌రావు

బాల్యం బంధీ అవుతోంది. పుస్తకాలతో కుస్తీ పెట్టాల్సిన చేతులు ఇటుక బట్టీలు,చెత్త కుప్పల్లో దర్శనమిస్తున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బడి బయట పిల్లల సర్వే చేస్తున్నప్పటికీ అనుకున్న లక్ష్యం నెర వేరడం లేవనే విమర్శలు ఉన్నాయి.ఏటా తగ్గాల్సిన సంఖ్య పెరుగుతూ పోతుంది.విద్యాశాఖ చట్టం ప్రకారం 6 నుంచి 14 ఏళ్లలోపు పిల్లల్ని బడిలో ఉంచాలి.జిల్లాలో పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తుంది.గ్రామీణ ప్రాంతాల్లో పంట చెలు, పశువులు మేపుతూ కనిపిస్తున్నారు. పట్టణాల్లో అయితే మెకానిక్ షెడ్లు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్ తదితర



ప్రాంతాలు వీరికి కేరాఫ్ గా మారుతున్నాయి. ఈ ఏడాది కూడా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2024 జనవరి 10 వరకు సిఆర్పీల ద్వారా సర్వే చేపట్టనున్నారు.

ప్రారంభమైన సర్వే....

మండలంలో మొత్తం 37 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 5 జిలా పరిషత్ ఉన్నత పాఠశాలలు,రెండు ప్రాథమికోన్నత పాఠశాలలు,27 ప్రాథమిక పాఠశాలల,ఒక మోడల్ స్కూల్,ఒక కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాల,ఒక జూనియర్ కళాశాల,5 ప్రయివేటు ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 1853 ఇందులో బాలురు 922,బసలికలు 931 ఉన్నారు. ప్రయివేటు పాఠశాలల్లో మొత్తం 501 మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. కాగ ఈ నెల 10 నుంచి జనవరి 10 వరకు సర్వే కొనసాగుతోంది. ఈ సర్వేలో ఆయా క్లస్టర్ల పరిధిలోని సీఆర్పీలు చేపడుతున్నారు.

సర్వే చేసే విధానం ఇలా....

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి చిన్నారి చదువు కోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం బడిబయటి పిల్లల సర్వే చేపడుతోంది.ఇందులో భాగంగా గత జనవరిలో ఒకేసారి చేపట్టగా ప్రస్తుతం రెండోసారి ఈ నెల పది నుంచి వివరాలు సేకరిస్తున్నారు.ఫిల్డ్ స్థాయిలో సీఆర్పీలు (క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు) చిన్నారుల వివరాలను రెండు రకాలుగా 6 నుంచి 14 ఏళ్లలోపు, 15 నుంచి 19 ఏళ్లలోపు వారిని గుర్తించాల్సి ఉంటుంది.ఈ వివరాలను ప్రభుత్వం సూచించిన పార్మాట్ లో సేకరించి జాతీయ స్థాయి ప్రబంధన్ పోర్టర్ లో నమోదు చేస్తారు.

జిల్లాలోని నిరుద్యోగ యువతకు పిఎంఈజీపి పథకంపై అవగాహన సదస్సు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు పిఎంఈజీపి పథకంపై శుక్రవారం కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు చేపడుతున్నట్లు, ఈ అవగాహన సదస్సు కార్యక్రమాని డైరెక్టర్ కెవిఐసి - పిఎంఈజిపి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళా సంఘాలు, పారిశ్రామిక వెత్తలు, ఈపిఎంఈజిపి అవగాహన సదస్సు ను సద్వినియోగం చేసుకొని స్వయం అభివద్ధి చెందేలా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రయత్నించాలని అన్నారు.స్థలము కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభించబడుతుందనీ, ఉన్నత విద్యనభ్యసించి పారిశ్రామిక రంగంలో రాణించాలనే యువతకు చేయూతనిస్తోందన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం (పీఎంఈజీపీ)గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి



అవకాశాలను పెంపొందించే ఉద్దేశంతో కేంద్రం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందనీ,ఈ పథకం కోసం ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్, జిల్లా పరిశ్రమల శాఖ , ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు సంయుక్తంగా అమలుకు పని చేస్తున్నాయన్నారు. యువతకు సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పిస్తూ పారిశ్రామిక, సేవా రంగాల్లో బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేసి యువతకు తోడ్పాటు అందిస్తోందన్నారు. ఈ పథకానికి 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులనీ, తయారీ రంగ పరి శ్రమలకు రూ. 50 లక్షల లోపు,సేవా రంగ రూ.20 లక్షల లోపు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చుననీ,ఎస్సీ, ఎస్టీ. ఓబీసీ, దివ్యాంగులు, మహిళలకు 5 శాతం, జనరల్ అభ్యర్థులు 10 శాతం తొలుత పెట్టుబడి వ్యయంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.అభ్యర్థులకు గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం రాయితీలను అందజేస్తారనీ అన్నారు. వ్యవసాయం, సేవలు, మినరల్ వాటర్, నిర్మాణ రంగ, ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమలకు ఆదరణ బాగుందనీ,జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనం ఎక్కువగా ఉంటుంది. పరిశ్రమలు రుణాన్ని 3 నుంచి 7 ఏళ్ల లోపు లబ్ధిదారుడు చెల్లించుకునేందుకు అవకాశం ఉంటుంది. జిల్లా పరిశ్రమల శాఖ, కేవీఐసీ, కేవీఐబీ అధికారులు సంయుక్తంగా పీఎంఈజీపీ పథకంపై విస్తత ప్రచారం కల్పిస్తున్నారనీ తెలిపారు.



పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం

యాసంగి నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

వర్షాకాలం సీజన్లో కొత్త మార్గదర్శకాలు వచ్చే అవకాశం

నవతెలంగాణ-మల్హార్‌రావు

యాసంగి సీజన్ పంటల సాగుకు పెట్టుబడి సాయాన్ని అందించడానికి కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత పద్ధతినే అనుసరించింది.గత వర్షాకాలం సీజన్ లో రైతుబంధు సాయం రైతుల ఖాతాల్లో జమ చేసిన విధానంలోనే ఈ సీజన్ లో అందించడానికి కార్యాచరణ చేపట్టింది.తాము అధికారంలోకి వస్తే రైతుబంధు పథకం పేరును రైతు భరోసా గా మార్చి ఎకరాకు ఒక్కొక సీజన్ కు రూ.7.500 అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో లో పేర్కొంది.రైతు భరోసా కు సంబంధించి మార్గదర్శకాలను రూపొందించి అమలు చేసే వరకు ఎక్కువ సమయం పడుతోందని తెల్సిన ప్రభుత్వం ఈ సీజన్లో పాత విధానాన్ని అనుసరించడానికి మొగ్గు చూపింది.సాధారణ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే రైతుబంధు సాయాన్ని విడుదల చేయడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుంది.కానీ అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావు ఒ ఎన్నికల సభలో చేసిన వ్యాఖ్యలు పరిగణలోకి తీసుకున్న ఎన్నికల కమిషన్ పెట్టుబడి సాయాన్ని నిలిపివేసింది.గత ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని ట్రెజరిలో జమ చేసి ఉంచింది.ఇప్పటికే యాసంగి సీజన్ పనులు మొదలు కావడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం బ్యాంకులు, ఫైనాన్స్, ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించడం చేస్తున్నారు.దీనిని దష్టిలో ఉంచుకొని పాత విధానంలోనే జమ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలత స్పష్టం చేయడంతో తొలిరోజు ఎకరం భూమి ఉన్నవారికి రైతుబంధు సాయం జమ చేశారు.ఇలా ఒక్కొక్క రోజు భూమి విస్తీర్ణాన్ని పెంచుతూ జమ చేయనున్నారు.

క్రైస్తవ అభ్యర్తుల, సంస్థల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి,ఎన్. జెశ్రన్ కుమార్

నవతెలంగాణ - ములుగు



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వముచే నిర్వహించబడు క్రిస్మస్ వేడుకల కార్యక్రమములో ఎంపిక చేయబడిన అర్హులయిన క్రైస్తవ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వముచే గౌరవ సత్కారము పొందుట కొరకు అర్హులయిన క్రైస్తవ అభ్యర్తుల నుండి దరఖాస్తులు ఆహ్వానించ బడుచున్నవనీ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి,ఎన్. జెశ్రన్ కుమార్ బుదవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవారంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాలలో 10 సంవత్సరాల పైబడి విశేషమయిన సేవలు అందించిన క్రైస్తవులు, విద్య సామాజిక సేవా రంగాలలో 30 సంవత్సరాల దిగువ సేవ చేస్తూ ఉన్నటువంటి క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారం అందుకొనుటకు అర్హులు. దరఖాస్తు చేయగోరు అభ్యర్థులు,సంస్థలు తమ నామినేషన్ నిర్ణీత నమూనాలో పంపుటకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కి తమ దరఖాస్తులను అందచేయవలెననీ తెలిపారు. నామినేషన్లు www.tscmfc.in అంతర్జాలము నందు గాని, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, ములుగు జిల్లా కార్యాలయము నందు గాని పొందవచ్చుననీ, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయం రూం.నెం 6, సంక్షేమ భవన్, ములుగు లో, ఫోన్ నెంబర్ 9989661146 సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కార్ల్ మార్క్స్ కాలనీ శ్రీ చతుర్రూప అయ్యప్ప, సహస్ర లింగేశ్వర స్వామి ఆల యంలో బోయిన వెంకటస్వామి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కొదురుపాక కష్ణమాచారి, ఆలయ కమిటీ చైర్మన్ బండారి రమేష్, దేవాలయ కమిటీ గురుస్వాముల ఆధ్వర్యంలో వెంకట స్వామి దంపతులు అయ్యప్పకు విశేష పూజలు, అభిషేకాలు, పడిపూజ నిర్వహించారు. అనంతరం హాజరైన అయ్యప్ప భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు.



90శాతం సబ్సిడీపై 'డ్రిప్ప' అందుబాటులో ఉంది

- ఇంచర్ల నర్సరీలో ఆయిల్ ఫామ్ మొక్కలు సరఫరాకు సిద్ధం
- జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్



నవతెలంగాణ- ములుగు

90 శాతం సబ్సిడీపై డ్రిప్పు అందుబాటులో ఉందనీ, ఇంచర్ల నర్సరీలో ఆయిల్ ఫామ్ మొక్కలు సరఫరాకు సిద్ధంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్ తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యక లాపాలపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బంధు మొత్తం రైతుల ఖాతాలో జమ చేయబడుతోందనీ, కొత్త పాసు పుస్తకాల బ్యాంకు ఖాతా ఏఈఓ స్థాయిలో సమీకరించ బడాలనీ, యాసంగి పంటల కోసం క్రాప్ బుకింగ్‌ను ఏఈవోలు బుక్ చేసుకోవాలనీ సూచించారు.ఆయిల్ పామ్ ఆసక్తిగల రైతులు ఏఈఓస్, హెచ్ఈఓస్, హెచ్ఓ, ఎంఏఓలను సంప్రదించాలనీ, 90 శాతం సబ్సిడీపై డ్రిప్ అందుబాటులో ఉందనీ, ఇంచర్ల నర్సరీలో ఆయిల్‌పామ్ మొక్కలు సరఫరాకు సిద్ధంగా ఉన్నాయనీ ఆయన తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవన తోటలపై రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న నేరుగా మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

2వ రోజు తపాలా జీడీఎస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె



నవతెలంగాణ- ములుగు

ములుగు పోస్ట్ ఆఫీసు లోని జిడియస్ ఉద్యోగులు 2 వ రోజు నిరవధిక సమ్మెను జిడిఎస్యు నాయకుడు మోట పోతుల ఆనందం ఆధ్వర్యంలో బుధవారం సమ్మె నిర్వహిం చారు. ఈ సమ్మెలో భాగంగా జిడియస్ ఉద్యోగులకు సివిల్ సర్వంట్ హెూదా కల్పించాలని, సీనియర్ ఇంక్రి మెంట్లను మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 5 లక్షలకు పెంచాలని, కుటుంబ సభ్యుల తో సహా వైద్య సదుపాయం కల్పించాలని,ఇన్సెంటివ్ పద్ధతి రద్దు చేయాలని,టార్గెట్ రూపంలో వేదింపులు ఆపివేయాలని, కమలేష్ చంద్ర కమిటీ సిపార్స్ చేసిన బంచింగ్ అమలు చేయాలని, జిడియస్ సెలవులో ఉన్నపుడు సబ్స్టిట్యూట్ నీ అనుమతించాలని అనేక రకాల డిమాండ్లను అమలు చేయాలని కోరారు. ఈ సమ్మెలో తపాలా ఉద్యోగులు రజనీకాంత్, గుర్రం ఆనందం, రాధాకష్ణ రావు, నాగరాజ్, సుజాత, సాయికుమార్, ఇందిరా, లిఖిత, సాహిత్య, సురేందర్, స్వరుణ్, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సుపై నుండి పడి ఛత్తీస్‌ఘడ్ వాసి మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

కదులుతున్న బస్సుపై నుండి దూకగా చతిస్గడ్ ప్రాంతానికి చెందిన మాడవి మంగాలు(43) మృతిచెందిన సంఘటన బుధ వారం జరిగింది. ఎస్సై కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మతుడు బాగా మద్యం సేవించి ఏటూరు నాగారం బస్టాండ్ లో వరంగల్ వెళ్లే బస్సు ఎక్కాడు. అప్పటికే బస్సు వెళుతుంది.కండక్టర్ ఎక్కడికి అని అడగగా భద్రా చలం అని తెలిపాడు. అయితే భద్రాచలం కాదు హను మకొండకు వెళ్తుందనగానే ఆగుతున్న బస్సులో నుంచి పైనుండి ఒకేసారి దూకడంతో కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు ఛతీస్‌ఘడ్ రాష్ట్రం దంతేవాడ జిల్లా చిక్‌పల్ మండలంలోని జంగల్పర గ్రామానికి చెందిన వాడిగా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సామాజిక ఆసుపత్రికి తరలించామన్నారు.

పడిపోయిన చికెన్ ధరలు



- స్కిన్ తో కీల రూ.130
- స్కిన్ లెస్ తో రూ.150
- తాడిచెర్లలో తగ్గని ధరలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కోడి మాంసం ధరలు తగ్గాయి.వేసవిలో కిలో రూ.300 వరకు పలకగా ప్రస్తుతం సగానికి తగ్గింది. సాధారణంగా రూ.200 నుంచి రూ.250 వరకు ఉండే చికెన్ ధర ప్రస్తుతం గణనీయంగా తగ్గింది.ప్రస్తుతం స్కిన్ లెస్ చికెన్ ప్రాంతాన్ని,కంపెనీ బట్టి కిలో రూ.150 నుంచి రూ.160 వరకు విక్రయిస్తున్నారు.స్కిన్ తో అయితే రూ.130 కె అమ్ముతున్నారు.కోడి (లైవ్ బర్డ్) కిలో రూ.70 నుంచి రూ.80 వరకు విక్రయిస్తున్నారు. ఇక హెూల్ సెల్ ధరలు మరొకొంత తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం శుభకార్యాలు,పెళ్లిళ్లు జోరుగా సాగుతున్నప్పటికి చికెన్ అంతగా డిమాండ్ లేదు.ధర తగ్గడానికి అనెక కారణాలు ఉన్నాయని వ్యాపారులు,ఉత్పత్తి దారులు విశ్లేషిస్తున్నారు. మండలంలో ప్రతి ఆదివారం 5 క్వింటాళ్ల చికెన్ విక్రయం జరుగుతుండగా మండల కేంద్రమైనా తాడిచెర్ల ప్రతి రోజు రెండు క్వింటాళ్ల చికెన్ విక్రయం జరుగుతుందని వ్యాపారులు చెబుతున్నారు.చికెన్ ధరలు దిగిన నేపథ్యంలో మండలంలో అన్ని గ్రామాల్లో కిలో చికెన్ రూ.150 నుంచి రూ.170 వరకు తీసుకుంటే తాడిచెర్లలో మాత్రం కిలో రూ.220 తీసుకొంటున్నారని ప్రజలు వాపోతున్నారు.

పెరిగిన ఉత్పత్తి...

ప్రస్తుతం సీజన్ లో రైతులు కోళ్ల ఉత్పత్తిని గణనీయంగా పెంచారు.తెలుగు రాస్తాల్లో ప్రస్తుతం కోళ్ల ఉత్పత్తి బాగుందని రైతులు చెబుతున్నారు.ఓవైపు శుభకార్యాలు, మరో వైపు ఎన్నికల నేపథ్యంలో చికెన్ వినియోగం అధికంగా ఉంటుందని భావించిన రైతులు కోళ్ల ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు.అయితే ఉత్పత్తికి తగ్గ వినియోగం లేకపోవడంతో చికెన్ ధరలకు డిమాండ్ తగ్గింది.

అంచనాలు తలకిందులై రైతులు ఇక్కట్లు...

చికెన్ వినియోగంపై అంచనాలు తలకిందులు కావడంతో రైతులు ఇక్కట్లు పడుతున్నారు..ఒక పిల్ల ధర రూ.50 వరకు ఉంటుంది.ఇక కిలో బరువు వచ్చే వరకు కోడిని పెంచేందుకు రూ.100 ఖర్చువుతుంది. సాధారణంగా పరిశ్రమలలో రెండు కిలోల బరువు వరకు కోళ్లను పెంచుతారు. ఆ బరువుతో ఉన్న కోళ్లను నిల్వ ఉంచుకుంటే దాన ఖర్చు పెరుగుతుంది.దీంతో రైతులు ధరలను తగ్గించి విక్రయాలకు ప్రాధాన్యత ఇస్తుంటారు. ప్రస్తుతం ఇదే జరుగుతుంది. ఉత్పత్తికి తగిన విక్రయాలు లేకపోవడంతో ధర క్షిణించింది.

మొక్కులు చెల్లించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-మహదేవపూర్

మంథిని నియోజకవర్గంలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల బుధవారం కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులతో కలిసి ఉట్లపల్లి పోచమ్మ వద్ద మొక్కులు చెల్లించుకుని చిరాసారే సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి దూరంగా ఉన్న మంథని శ్రీధర్ బాబు నాయకత్వంలో అన్ని రం గాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చిన వారం రోజులోనే మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి రూ.10 లక్షల ఉచిత వైద్య సేవలు పెంపు, రైతు భరోసా అమలుపరిచారని అన్నారు. అలాగే ఉద్యమకారుల పై పెట్టిన కేసులు ఎత్తివేశారని, రానున్న రోజుల్లో ప్రజాపాలన అందిస్తారని అన్నారు.

మొక్కులు చెల్లించుకున్న శివరామకృష్ణ జాడి



నవతెలంగాణ-మహాదేపూర్

మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఐదవ సారి గెలిచి ఐటీ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి అసెంబ్లీ లో అడుగుపెట్టిన విషయం విధితమే. బుధవారం మహాదేపూర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి శివరామ కృష్ణ జాడి మేడారం సమ్మక్క, సారలమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన నాయకుడు దుద్దిల్ల శ్రీదర్ బాబు ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త కు న్యాయం జరుగుతుందని అన్నారు.

శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-మహదేవపూర్

మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ శాసన సభ వ్యవహరాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును బుధవారం కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేసినేని కృష్ణారావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనవెంట బ్రాహ్మణ పల్లీ గ్రామ సర్పంచ్ ఎరవెల్లి నర్సింగరావు మాజీ ఎంపీటీసీ కాల్వ గంగయ్య, సింగిల్ విండో వైస్ చైర్మెన్ ఎరవెల్లి వెంకటేశ్వర్‌రావు, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మాకర్‌రావు, రఘుపతి రావు రఘు రాజ్ సింగ్, దుర్గ ప్రసాద్, గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

పీఏసీఎస్ చైర్మెన్ పరామర్శ



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం లోని కుదురుపల్లికి చెందిన అమురాజి నాగరాజు కాళేశ్వరం నుంచి కుదురుపల్లికి వెళ్తుండగా బైక్ ప్రమాదంలో గా యాల పాలయ్యాడు. కాగా అతనిని బుధవారం ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి పరామర్శించారు.

మంత్రి దుద్దిళ్లకు శుభాకాంక్షలు

పిఏసిఎస్ చైర్మన్ రామారావు



నవతెలంగాణ-మల్హార్‌రావు

మంథని నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది,రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమలు ఐటి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దుద్దిళ్ల శ్రీధర్ బాబును తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ చెప్యాల రామారావు బుధవారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో ఘనంగా సన్మానించి, బొకే అందజేసి హదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.